తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
మంగళవారం
09, జూన్, 2026

# సఖి కేంద్రంలో విధులను సమర్ధవంతంగా నిర్వహించాలి

**- సిబ్బంది నిబద్ధతతో పని చేయకుంటే కఠిన చర్యలు**
**- సఖి కేంద్రం సేవలపై పెద్ద ఎత్తున ప్రచారం అవసరం**
**- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్**



**గద్వాల నడిగడ్డ,జూన్ 8 (జనంసాక్షి);** సఖి కేంద్రంలో పనిచేసే సిబ్బంది సమర్ధవంతంగా తమ విధులను నిర్వర్తించాలని, నిబద్ధతతో పనిచేయకుంటే కఠిన చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. సోమవారం గద్వాలలోని సఖి కేంద్రంను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఐటీ, స్టోర్, సర్వైవర్, కిచెన్, తదితర విభాగాలను తిరిగి పరిశీలించారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ తో పాటు ఇతర రికార్డులను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్రంలో పెద్ద సంఖ్యలో సిబ్బంది పనిచేస్తున్నప్పటికీ ఇటీవల సంరక్షించబడ్డ ఓ మహిళ అదృశ్యం కావడం ఏమిటని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ పనిచేయకపోతే లాభమేమిటని ప్రశ్నించారు. గత రెండేళ్లలో కేంద్రంకు వచ్చిన కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. హింసకు గురై, ఇతర సమస్యలతో బాధపడుతున్న మహిళలు, బాల్యవివాహాలు, బాల కార్మికులు, ఇతరాత్ర సమస్యలతో వేదనకు గురైన బాలికలను సంరక్షించేందుకు, కౌన్సిలింగ్ నిర్వహించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రంలో ఎంతో బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరించడం ఏమిటని మండిపడ్డారు. పోలీసు శాఖ నుంచి రిఫర్ చేసిన కేసులే ఇక్కడికి ఎక్కువగా వస్తున్నాయని, సఖి తరపున సంరక్షించబడుతున్న కేసులు చాలా తక్కువగా ఉన్నాయన్నారు. సఖి కేంద్రం అందిస్తున్న సేవలపై నిర్వహించే అవగాహన కార్యక్రమాలకు చాలా తక్కువ మంది హాజరయ్యారని, పెద్ద ఎత్తున, ఎక్కువ మందికి అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. రెండు నెలల్లో సఖి సిబ్బంది తమ పనితీరును మెరుగుపరుచుకోకుంటే నిర్లక్ష్యంగా ఉండే వారిని ఉద్యోగంలో నుంచి తొలగించి, అర్హులైన ఇతరులను తీసుకోవడం జరుగుతుందన్నారు. అనంతరం సఖి కేంద్రం పరిసరాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ అక్కడ పొదలు, ఇతర వ్యర్థాలు ఉండడాన్ని గమనించి సిబ్బందిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బాధిత మహిళలకు రక్షణ, ఆశ్రయం కల్పించేందుకు ఉద్దేశించిన సఖి కేంద్రాన్ని చిత్తశుద్ధితో నిర్వహించాలని, అలసత్వం వహించే సిబ్బందిపై చర్యలు తప్పవని ఈ సందర్భంగా కలెక్టర్ హెచ్చరించారు.

# బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు విజయవంతం

**- సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్**
**- బీఆర్ఎస్ కార్యకర్తల సమన్వయ సమావేశం**



**సంగారెడ్డి టౌన్ జూన్ 08 (జనంసాక్షి):**
బీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయడంపై సంగారెడ్డి నియోజకవర్గంలోని నాలుగు మండలాలు, రెండు మున్సిపాలిటీల సమన్వయ కర్తల సమావేశం సోమవారం నిర్వహించారు. ఈ సమావేశానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ , మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ నియమించిన పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జి చంద్రగౌడ్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ సభ్యత్వ నమోదు ఇంచార్జి చంద్ర గౌడ్ శాలువాతో సన్మానించారు. అనంతరం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి సంబంధించిన కార్యాచరణపై సమన్వయ కర్తలతో విస్తృతంగా చర్చించి పలు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే చింత ప్రభాకర్ మాట్లాడుతూ, కేసీఆర్ పాలనలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలిచిందని గుర్తు చేశారు. తప్పుడు హామీలు, అబద్ధాలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ప్రభుత్వ వైఫల్యాలను గడపగడపకు తీసుకెళ్తూ పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విస్తృతంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.

పార్టీ సభ్యత్వ నమోదు నియోజకవర్గ ఇంచార్జి చంద్ర గౌడ్ మాట్లాడుతూ, సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని కోరారు. ఈసారి డిజిటల్ విధానంలో సభ్యత్వ నమోదు ప్రక్రియ నిర్వహించనున్నట్లు తెలిపారు. ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ రాష్ట్రంలో అత్యధిక సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలాన్ని చాటాలని సూచించారు.

ఈ సమావేశంలో సంగారెడ్డి పట్టణ సమన్వయ కర్తలు హకీం, వెంకటేశ్వర్లు, విజేందర్ రెడ్డి డాక్టర్ శ్రీహరితో పాటు నలుగురు సభ్యులు, సంగారెడ్డి మండలం సమన్వయ కర్తలు చక్రపాణి తో పాటు నలుగురు సభ్యులు , కంది మండలం సమన్వయ కర్తలు మధుసూదన్ రెడ్డి, కొండల్ రెడ్డి తో పాటు ముగ్గురు, కొండాపూర్ సమన్వయ కర్తలు విఠల్‌తో పాటు ఐదుగురు సభ్యులు , సదాశివపేట పట్టణ సమన్వయ కర్తలు చీల మల్లన్న, కోడూరు రమేష్‌తో పాటు ముగ్గురు సభ్యులు, సదాశివపేట మండల సమన్వయ కర్తలు ఆంజనేయులు తో పాటు ఏడుగురు సభ్యులు పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ నరహరి రెడ్డి , మాజీ సీడీసీ చైర్మన్ కాసాల బుచ్చిరెడ్డి, మాజీ జడ్పీటీసి మనోహర్ గౌడ్, సుధీర్ రెడ్డి, మల్లా గౌడ్ పాల్గొన్నారు

## యమపాషాలుగా మారుతున్న విద్యుత్ తీగలు

**- ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు**



**ఉర్కొండ జూన్ 08, (జనంసాక్షి);** విద్యుత్ తీగలు యమపాషాలుగా మారుతున్నాయి. ఏదైనా అనుకోకుండా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యులు అని మండలంలోని గ్రామాల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విద్యుత్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్టు పట్టించుకోవడంలేదని మండల ప్రజలు, రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నాగర్ కర్నూల్ జిల్లా ఉర్కొండ మండలంలోని ముచ్చర్లపల్లి గ్రామ సమీపంలోని రైతు కొప్పుల కృష్ణయ్య వ్యవసాయ భూమిలో విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో చేతికి అందినంత దూరంలో ఉన్నాయి. ఎన్నిసార్లు విద్యుత్తు అధికారులకు సమాచారం ఇచ్చిన లైన్మెన్ గాని, ఇతర అధికారులు గాని పట్టించుకోవడంలేదని అదమరిచి విద్యుత్ షాక్ గురై ప్రమాదం జరుగుతే ఎవరూ బాధ్యత వహిస్తారని రైతు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అస్తవ్యస్తంగా ఉన్న మండలంలోని పలు గ్రామాల విద్యుత్ వైర్లను విద్యుత్ శాఖ తమ సిబ్బందితో వెంటనే విద్యుత్ లైన్లను మనుషులకు గానీ ఇటు మూగ జంతువులకు ప్రమాదం జరగకుండా తమ సిబ్బందితో తీగలను సరిచేయాలని మండల ప్రజలు రైతులు కోరుతున్నారు.

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పాల్గొన్న అడిషనల్ కలెక్టర్



**అమరచింత, (జనంసాక్షి):** మండల కేంద్రంలోని ఎస్సీ కాలనీలోని 5వార్డులో ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేయాలనీ అడిషనల్ కలెక్టర్ ఖీమ్యా నాయక్ కు వినతి . అమరచింత లోని 4.5.వార్డుల ప్రజా పాలన సభ కు ముఖ్య అతిగా గా వచ్చిన అడిషనల్ కలెక్టర్ కు మెమోరాండం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా యస్ ఎమ్. అరుణ్ కుమార్ కోఆప్షన్ సభ్యులు యస్. అజయ్. రవికుమార్ లు కలిసి వినతి పత్రం యిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు ఇటీవల రాష్ట్రలో ప్రీ ప్రైమరీ స్కూల్ ఏర్పాటు చేస్తున్నందున అమరచింత లోని దళిత వాడలో ప్రీ స్కూల్ ఏర్పాటు కొరకు అవకాశం కల్పించాలని కోరారు.

# రైతులు ఈ కేవైసీ చేసుకోవాలి

**గుండుమాల్, జూన్ 8 (జనంసాక్షి):** గుండుమాల్ మండల పరిధిలోని ఆయా గ్రామాల రైతులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి రేష్మారెడ్డి సోమవారం రోజు ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కేవైసీ చేసుకోకుంటే ప్రభుత్వం నుంచి వచ్చే ఉపయోగాలు ఇకనుంచి రావడం బంద్ అవుతాయని ఆమె రైతులకు తెలియజేశారు. మండలంలోని ఆయా గ్రామాల్లో రైతు వేదికల దగ్గర వ్యవసాయ అధికారులు వాళ్ళ దగ్గరికి వెళ్లి ఈ కేవైసీ చేసుకోవాలని ఆమె తెలియజేశారు.

## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని సందర్శించిన మాజీ మంత్రి

**- నిరంజన్ రెడ్డిని సన్మానించిన డాక్యుమెంట్ రైటర్స్**



**వనపర్తి రూరల్,జూన్ 08, (జనంసాక్షి):** మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సోమవారం వ్యక్తిగత పనిమీద సబ్ రిజిస్టర్ కార్యాలయానికి వచ్చిన సందర్భంగా రిజిస్టార్ చంద్రశేఖర్ రెడ్డి సాదరంగా ఆహ్వానించి కార్యాలయ పనితీరు గూర్చి వివరించి ఇంకా కొన్ని మౌలిక వసతులు అందుబాటులోకి రావాలని వివరించారు. రైటర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణ గౌడ్ ఆధ్వర్యములో నిరంజన్ రెడ్డినీ సన్మానించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ.... తాము అధికారంలోకి వచ్చిన తర్వాత అన్ని హంగులతో రాష్ట్రస్థాయిలో ఆదర్శవంతమైన కార్యాలయాన్ని నిర్మిస్తామని అన్నారు.కార్యాలయ ప్రాంగణంలో ఉన్న రైటర్స్ మరియు వ్యాపారస్తులను ఆప్యాయంగా పలకరించి వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో నిరంజన్ రెడ్డి వెంట కూతురు తేజస్విని మరియు నాయకులు వాకిటి శ్రీధర్, నందిమల్ల అశోక్, సయ్యద్ జహంగీర్, బాగ్యరాజ్, అరుణ్ యాదవ్, ఇమ్రాన్, ముని కుమార్ ఉన్నారు.

# ప్రజావాణి కార్యక్రమంలో 22 ఫిర్యాదులు

**- జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జి.పాటిల్**



**నాగర్ కర్నూల్, జూన్ 8 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ డా.సంగ్రామ్ సింగ్ జి.పాటిల్ ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఫిర్యాదుదారుల సమస్యలను విని వాటిని చట్టప్రకారం పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులకు సూచనలు చేశారు. సోమవారం నాడు ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదు దారుల నుండి వచ్చిన 22 అర్జీలలో భూమికి సంబంధించిన అర్జీలు 07, తగు న్యాయం సంబంధించిన అర్జీలు 11, భార్యాభర్తల గొడవలు 04 స్వీకరించి వాటిని తక్షణ పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ స్టేషన్ కి పరిష్కారానికి సూచనలు చేయడం జరిగింది. ప్రజలు నిర్భయంగా, మూడో వ్యక్తి ప్రమేయం లేకుండా ఎలాంటి, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీస్ సేవల్ని వినియోగించుకుంటూ,వారి సమస్యలు చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గరయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పని చేస్తుందని జిల్లా సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ తెలియజేశారు.

# ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న వ్యాక్సిన్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**- గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు 14-15 ఏళ్ల బాలికలందరూ హెచ్‌పీవీ వ్యాక్సిన్ తప్పనిసరిగా తీసుకోవాలి : జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ - వాల్ పోస్టర్ ఆవిష్కరణ**

**సంగారెడ్డి, టౌన్ జూన్ 08 (జనంసాక్షి):** గర్భాశయ ముఖద్వార (సర్వైకల్) క్యాన్సర్ నివారణ కోసం ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్న హెచ్‌పీవీ వ్యాక్సిన్‌ను జిల్లాలోని 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల బాలికలందరూ తప్పనిసరిగా తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ పిలుపునిచ్చారు. సోమవారం కార్యాలయంలో పోస్టర్ ఆవిష్కరణ

**ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...**

హెచ్‌పీవీ వ్యాక్సిన్ సర్వైకల్ క్యాన్సర్‌ను నివారించడంలో అత్యంత ప్రభావవంతమైనదని, గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నుంచి పూర్తి రక్షణ కల్పిస్తుందని జిల్లా కలెక్టర్ తెలిపారు. వ్యాక్సిన్‌పై ఎలాంటి అపోహలు, భయాందోళనలు పెట్టుకోవాల్సిన అవసరం లేదని, అర్హులైన బాలికలు తప్పనిసరిగా ఈ వ్యాక్సిన్‌ను తీసుకోవాలని ఆయన సూచించారు. జిల్లాలో అర్హత కలిగిన ప్రతి బాలికకు మిషన్ మోడ్‌లో వ్యాక్సినేషన్ నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇప్పటివరకు ఈ వ్యాక్సిన్ ప్రధానంగా ప్రైవేట్ ఆసుపత్రుల్లో మాత్రమే అందుబాటులో ఉండేదని, సర్వైకల్ క్యాన్సర్ నిర్మూలనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రస్తుతం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు.

సంగారెడ్డి ప్రభుత్వ జనరల్ ఆసుపత్రితో పాటు టీవీవీపీ ఆసుపత్రులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో ఈ వ్యాక్సిన్ అందుబాటులో ఉందన్నారు. జిల్లాలో 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల మొత్తం 12,635 మంది బాలికలు ఉండగా, ఇప్పటివరకు 2,786 మంది మాత్రమే హెచ్‌పీవీ వ్యాక్సిన్ తీసుకున్నారని తెలిపారు. మిగిలిన అర్హులైన బాలికలకు వ్యాక్సిన్ అందేలా విద్యాశాఖ, రెసిడెన్షియల్ విద్యాసంస్థల అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టాలని సూచించారు. విద్యార్థినులు, వారి తల్లిదండ్రులకు వ్యాక్సిన్ ప్రాముఖ్యతపై విస్తృత అవగాహన కల్పించి, వ్యాక్సిన్ తీసుకునేలా ప్రోత్సహించాలని



ఆదేశించారు.

హెచ్‌పీవీ వ్యాక్సిన్ వల్ల ఎలాంటి దుష్ప్రభావాలు ఉండవని, ప్రజలు అపోహలను నమ్మకుండా వైద్య నిపుణుల సూచనలను పాటించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలోని 14-15 సంవత్సరాల మధ్య వయస్సు గల ప్రతి బాలిక ఈ ఉచిత వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పాండు, జిల్లా వైద్యాధికారి లలిత దేవి, అధికారులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

**- డిపిఓ యాదయ్య**



**టేక్మాల్, జూన్ 8 (జనంసాక్షి):** టేక్మాల్ మండల పరిధిలో ని బొడ్మట్‌పల్లి గ్రామంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్లో భాగంగా సోమవారం ప్రత్యేక గ్రామసభను గ్రామ సర్పంచ్ తలారి అవినాష్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పంచాయతీ అధికారి యాదయ్య హాజరై మాట్లాడారు. గ్రామాల్లో పరిశుభ్రతను కాపాడేందుకు ప్రతి కుటుంబం తడి చెత్త, పొడి చెత్త, సానిటరీ చెత్త, విషపూరిత చెత్తను విడివిడిగా సేకరించి గ్రామపంచాయతీ సిబ్బందికి అందించాలని సూచించారు. గ్రామంలో పారిశుధ్యం, తాగునీటి సరఫరా, మొక్కల సంరక్షణ, పన్నుల వసూళ్లు, మౌలిక సదుపాయాల అభివృద్ధి వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని పేర్కొన్నారు. బహిరంగ మలవిసర్జనను పూర్తిగా నిర్మూలించాలని, ప్రతి ఇంటికి తప్పనిసరిగా మరుగుదొడ్డి నిర్మించుకోవాలని సూచించారు. అవసరమైతే స్వచ్ఛ భారత్ మిషన్ (ఎస్‌బీఎం) ద్వారా మరుగుదొడ్ల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కోసం ప్రజలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని అన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ తులసిరాం, ఉపసర్పంచ్ మాధవి నాగభూషణం, పంచాయతీ కార్యదర్శి రాందాస్ చౌహాన్, వార్డు సభ్యులు లక్ష్మీ, రవిశంకర్, కృష్ణవేణి, నరసింహులు, ఎండి కరీం, బాగమ్మ పెంటయ్య, వ్యవసాయ శాఖ ఏఈఓ మహేష్, ఉపాధ్యాయులు సంధ్య, అశోక్, ఐకేపీ దుర్గయ్య, ఈజీఎస్ బీరప్ప, అంగన్‌వాడీ సిబ్బంది, బాలయ్య, కంకర కృష్ణ, అనంత్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రంథాలయాన్ని సొంత భవనానికి మార్చాలి

**- ప్రజావాణిలో కలెక్టర్‌కు వినతిపత్రం అందజేత**

**- జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్**



**కౌడిపల్లి జూన్ 08 (జనంసాక్షి):** శిథిలావస్థకు చేరుకున్న గ్రంథాలయాన్ని వెంటనే సొంత భవనంలోకి మార్చాలని కౌడిపల్లి గ్రామ సర్పంచ్, జిల్లా సర్పంచుల ఫోరం ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, సోమవారం మెదక్ కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అధికారులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కృష్ణ గౌడ్, మాట్లాడుతూ, కౌడిపల్లి గ్రామంలో గత 30 సంవత్సరాలుగా కొనసాగుతున్న గ్రంథాలయ భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని, దీంతో గ్రంథాలయాన్ని వినియోగించే విద్యార్థులు, పోటీ పరీక్షల అభ్యర్థులు, పాఠకులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. భవనం శిథిలావస్థలో ఉండటంతో ఎప్పుడైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని ఇది పాఠకులకు శ్రేయస్కరం కాదని దాదాపు 15 సంవత్సరాల క్రితం మండల కార్యాలయ ఆవరణలో గ్రంథాలయం కోసం నిర్మించిన సొంత భవనంలోకి గ్రంథాలయాన్ని వెంటనే తరలించాలని కోరారు. గ్రంథాలయం మార్పుతో కౌడిపల్లి మాత్రమే కాకుండా పరిసర గ్రామాల విద్యార్థులు, యువత, పాఠకులకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వస్తాయని పేర్కొన్నారు. అధికారులు ఈ సమస్యను ప్రత్యేకంగా పరిగణించి తక్షణమే చర్యలు తీసుకుని గ్రంథాలయాన్ని సొంత భవనంలోకి మార్చాలని మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్, విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షుడు, కాంగ్రెస్ పార్టీ నాయకుడు కాడ శ్రీనివాస్ గుప్తా, వార్డ్ మెంబర్ దేవేందర్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

# గుండారెడ్డిపల్లిలో మృగశిర మందు అందజేత



**కోహెడ, జూన్ 08 (జనంసాక్షి):** మండలంలోని గుండారెడ్డిపల్లి గ్రామంలోని సిద్ధప్ప వరకవి ఆశ్రమంలో మృగశిర కార్తిని సందర్భంగా ఉచితముగా మృగశిర మందు పంపిణీ చేశారు. సిద్ధప్ప కుమారుడు అనంతవరం మాణిక్యలింగం ఆధ్వర్యంలో ఆయుర్వేద మందును ప్రజలకు అందజేశారు. మృగశిరకార్తిని పురస్కరించుకొని గత కొన్నేళ్లుగా ఉచితముగా మందును పంపిణీ చేస్తున్నట్లు అనంతవరం మాణిక్య లింగం తెలిపారు.

# పిడుగుపాటుకు పాడిగేదె మృతి



**నంగునూరు, జూన్ 08 (జనంసాక్షి):** మండల పరిధిలోని కొండంరాజుపల్లి గ్రామంలో పిడుగుపాటుకు గురై ఒక పాడి గేదె మృతి చెందింది. గ్రామానికి చెందిన గందమల్ల ధర్మయ్య రైతు ఆదివారం రాత్రి రోజువారీ గానే తన పాడిగేదె ను వ్యవసాయి బావి వద్ద ఉన్న చెట్టుకు కట్టేసాడు. అర్ధరాత్రి ఒక్కసారిగా ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం తో పాటు పిడుగు పడడంతో గేదె అక్కడికక్కడే మృతి చెందింది. పశుసంవర్ధక శాఖ అధికారులు సోమవారం ఉదయం ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించారు. చేతికొచ్చిన పాడిగేదె, సుమారు లక్ష రూపాయల గేదె మరణించడంతో తనకు భారీ నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం స్పందించి ఆర్థికంగా సహాయం అందించి ఆదుకోవాలని రైతు ధర్మయ్య కన్నీరుమున్నీరవుతూ వేడుకుంటున్నాడు.

# నాణ్యమైన విత్తనాలే రైతులకు అందించాలి

**- తహసిల్దార్ నారాయణ, వ్యవసాయ అధికారి నాగం కృష్ణ**

**- రైతుల విషయంలో రాజీలేదు**

**- అధిక ధరలకు అమ్మితే చర్యలు తప్పవు**

**- టాస్క్‌ఫోర్స్ తనిఖీలకు సిద్ధంగా ఉండాలని డీలర్లకు సూచన**



**పెద్ద శంకరంపేట్, జూన్ 8 (జనంసాక్షి):** ఖరీఫ్ సీజన్‌ను దృష్టిలో ఉంచుకుని శంకరంపేట్ మండల రైతు వేదికలో ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మండల తహసీల్దార్ నారాయణ, మండల వ్యవసాయ అధికారి నాగం కృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో డీలర్లకు పలు కీలక సూచనలు చేశారు.

రైతులకు నాణ్యమైన, ప్యాకింగ్ మరియు లేబులింగ్ ఉన్న, గడువు ముగియని విత్తనాలను మాత్రమే విక్రయించాలని సూచించారు. విత్తనాలతో పాటు తప్పనిసరిగా బిల్లు అందించాలని స్పష్టం చేశారు.

ఎరువుల విక్రయాలు పీఓఎస్ యంత్రాల ద్వారానే నిర్వహించాలని, స్టాక్ వివరాలను ఎప్పటికప్పుడు నమోదు చేయాలని ఆదేశించారు. ఎమ్మార్పీ కంటే అధిక ధరలకు ఎరువులు విక్రయిస్తే అమ్మకాలను నిలిపివేయడంతో పాటు చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దుకాణాల వద్ద స్టాక్ బోర్డులో ఎరువులు, విత్తనాల నిల్వలు, ధరల వివరాలు స్పష్టంగా ప్రదర్శించాలని తెలిపారు. టాస్క్‌ఫోర్స్ బృందాలు ఆకస్మిక తనిఖీలు నిర్వహించి అమ్మకాలు, నిల్వలను పరిశీలిస్తారూ డీలర్లకు వివరించారు. ఈ సమావేశంలో ఆర్ఐ నాగరాజు, ఏఈవో వినీత్, మండలంలోని ఎరువులు, విత్తనాలు, పురుగుమందుల డీలర్లు పాల్గొన్నారు.

# జిల్లా వైద్యాధికారికి ఘన సన్మానం




**సంగారెడ్డి, జూన్ 08 (జనంసాక్షి):** నూతనంగా సంగారెడ్డి జిల్లా వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టిన డాక్టర్ లలిత దేవిని పబ్లిక్ హెల్త్ అండ్ మెడికల్ ఎంప్లాయీస్ యూనియన్ టి.జి. ఐఎన్‌టియుసి 31,94 అధ్యక్ష కార్య దర్శులు గుండయ్య,ఈర్నా భాస్కర్ రావు ఆధ్వర్యంలో శాలువా పూలమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో సంఘం రాష్ట్ర నాయకుడు సుగునగర్, స్వరూప, జిల్లా నాయకులు రవికుమార్, తాజుద్దీన్, మల్లేశం, లక్ష్మీనారాయణ, రాణి, పద్మ ,మూర్తి, శ్రీనివాస్ రెడ్డి, విశ్వాస్, ప్రభాకర్, కిషన్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# క్యాన్సర్‌పై మనోధైర్యమే గొప్ప ఆయుధం

**- డాక్టర్ రామకృష్ణ ప్రసాద్**




**సిద్దిపేట బ్యూరో (జనంసాక్షి):** క్యాన్సర్ వ్యాధికి మనోధైర్యాన్ని మించిన వైద్యం మరొకటి లేదని సికింద్రాబాద్ యశోద ఆసుపత్రి ఆంకాలజీ నిపుణుడు డాక్టర్ రామకృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. సిద్దిపేట ప్రెస్ క్లబ్‌లో బుధవారం నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ యశోద ఆసుపత్రిలో రేడియేషన్ ఆంకాలజీ విభాగంలో 'హైపర్‌సైట్' సాంకేతికత ద్వారా క్యాన్సర్ చికిత్స అందిస్తున్నామని తెలిపారు. ఈ టెక్నాలజీ ద్వారా క్యాన్సర్ కణాలు ఉన్న ప్రాంతానికే రేడియేషన్ అందించడంతో మిగతా శరీర భాగాలపై దుష్ప్రభావాలు చాలా తక్కువగా ఉంటాయని వివరించారు. ఈ హైపర్‌సైట్ మిషన్ ఇండియాలో ఎక్కడ లేదని, ఒక్క సికింద్రాబాద్ యశోద ఆసుపత్రిలో మాత్రమే కలదన్నారు. ఈ ఆధునిక వైద్య సదుపాయాన్ని సిద్దిపేటతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. క్యాన్సర్‌పై ప్రజల్లో అవగాహన పెంచేందుకు ప్రత్యేక సదస్సులు నిర్వహిస్తున్నామని, వ్యాధిని ప్రారంభ దశలో గుర్తిస్తే పూర్తిగా నయం చేసే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని చెప్పారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఇప్పటికే అనేక మంది క్యాన్సర్ రోగులకు విజయవంతంగా చికిత్స అందించి కోలుకునేలా చేశామని తెలిపారు. ఈ సమావేశంలో యశోద ఆసుపత్రి ప్రతినిధి రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కోతుల బెడదకు ప్రత్యేక చర్యలు..

**- మున్సిపల్ చైర్ పర్సన్ లక్ష్మీరాజు యాదవ్**



**నర్సాపూర్ జూన్ 9 (జనంసాక్షి):** నర్సాపూర్ పట్టణంలో కోతుల బెడద నివారణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని సోమవారం మున్సిపల్ చైర్‌పర్సన్ లక్ష్మీరాజు యాదవ్ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణంలో కోతుల బెడద వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు ,భయాందోళనలకు గురి అవుతున్నారని పేర్కొన్నారు. ప్రజలను ఈ సమస్యల నుండి శాశ్వతంగా విముక్తి కల్పించేందుకు దశలవారీగా కోతులను పట్టుకొని అటవీ ప్రాంతాలకు తరిస్తామని చెప్పారు. రానున్న రోజుల్లో పట్టణంలో కోతుల సంచారం పూర్తిగా తగ్గేలా సమగ్ర కార్యాచరణ అమలు చేస్తున్నట్లు ఆమె వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ సాయికుమార్, మున్సిపల్ వైస్ చైర్మన్ బుచ్చేష్ యాదవ్, కౌన్సిలర్లు శ్రీకాంత్, సుధీర్ గౌడ్, రాజు, ఆంజనేయులు గౌడ్ పాల్గొన్నారు

# ప్రతి ఇంటా.. చేపల వంట

**- ఇంగువ బెల్లం పంపిణీ**



**పాపన్నపేట, జూన్8 (జనంసాక్షి):** ప్రతి ఇంటా పసందైన చేపల వంటకాలతో గుమగుమ లాడాయి. మృగశిర కార్తె సందర్బంగా సోమవారం మండల వ్యాప్తంగా గ్రామాలలో సందడి నెలకొంది. ఉదయం వర్షపు చిరు జల్లులు పలుకరించాయి. పాపన్నపేట లోని సాలం చెరువు,పాత చెరువులో మత్స్యకారులు చేపలను పట్టారు. వివిధ గ్రామాల నుండి ప్రజలు అధిక సంఖ్యలో తరలివచ్చి చెరువుల వద్ద, పాపన్నపేటలోని ఓ విక్రయ కేంద్రం వద్ద నార్సింగి గ్రామ చౌరస్తా వద్ద వివిధ రకాల చేపలను కొనుగోలు చేశారు. పాపన్నపేటలో విట్ట వెంకటేశం గుప్త గ్రామ ప్రజలకు ఇంగువ బెల్లం పంపిణీ చేశారు.

# కేతి బచావో అభియాన్ కార్యక్రమం

**- ఎఫ్‌పిఓ చైర్మన్ శ్యామ్ ఆధ్వర్యంలో..**

**మెదక్ జూన్ 8 (జనంసాక్షి):** మెదక్ జిల్లా హవేలీ ఘన్పూర్ మండలం తొగిట గ్రామంలో ఎఫ్ పి ఓ ఛైర్మెన్ యన్ శ్యామ్ ఆధ్వర్యంలో లికేతి బచావో అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్త శ్రీకాంత్ సార్ గారు, అలాగే మండల వ్యవసాయ అధికారి బాల్ రెడ్డి గారు రావడం జరిగింది వీరు సేంద్రియ వ్యవసాయం పైన అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఫర్టిలైజర్ పెస్టిసైడ్ తగ్గించి సేంద్రియ పద్ధతిలో వ్యవసాయం చేసే విధంగా రైతులకు అవగాహన కల్పించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ఎఫ్ఏఓ బోర్డ్ ఆఫ్ డైరెక్టర్స్ గ్రామ సర్పంచ్ సౌమ్య శశికాంత్ ఉప సర్పంచ్ కవిత రాములు యాదవ్ వార్డు నంబర్లు రైతులు పాల్గొనడం జరిగింది.



# భూములు కబ్జా చేసిన అనిల్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి

- **సింగూర్ బ్యాక్ వాటర్ ఖాదిరాబాద్ కొరివికుంట భూములపై సమగ్ర విచారణ చేయాలి**
- **కబ్జా భూములు వెంటనే స్వాధీనం చేసుకోవాలి**
- **సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**
- **భూ కబ్జా ఘటనపై కలెక్టర్‌కు సీపీఎం పిర్యాదు**



**సంగారెడ్డి టౌన్ జూన్ 08 (జనంసాక్షి):** వటీపల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామ పరిధిలో అధికారం అండతో ప్రభుత్వ భూములు కబ్జా చేసిన అనిల్ రెడ్డి పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు ప్రభుత్వంను డిమాండ్ చేశారు.

సోమవారం సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు మాట్లాడుతూ వటీపల్లి మండలం ఖాదిరాబాద్ గ్రామపరిధిలో సింగూర్ ప్రాజెక్టు బ్యాక్ వాటర్‌లో కొరివి కుంట భూముల కబ్జా పై సమగ్ర విచారణ చేయాలని, కబ్జా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాశీడ్ చేశారు. రాష్ట్ర మంత్రి బంధువు కొరివి కుంటతో పాటు చుట్టూ వందల ఎకరాలు భూ కబ్జాకు పాల్పడుతున్న అధికారులు చర్యలు తీసుకోవటం లేదని అన్నారు.ప్రభుత్వ భూమి ఇరిగేషన్ భూములలో పెద్ద పెద్ద రాళ్లు వేసి, కరెంట్ స్తంబాలు వేసి కబ్జాచేస్తుంటే రెవిన్యూ, ఇరిగేషన్ అధికారులు కేసులు ఎందుకు నమోదు చేయటం లేదని ప్రశ్నించారు. అదికారులు తమకు పట్టనట్లు ఫార్మ్‌హౌస్‌కు పరిమితం అవుతున్నారని అన్నారు. నిర్లక్ష్యంగా వ్యవరిస్తున్నా అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. వందల ఎకరాలు భూములు కబ్జా అవుతుంటే 1.20 ఎకరాలు అని ఎలా ప్రకటన చేస్తారని అన్నారు. కబ్జా చేసిన వారిపై తక్షణమే క్రిమినల్ కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.ఫార్మ్ హౌస్ కు పరిమితం అయినా అధికారులపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఇలాంటి ఘటన పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు నర్సిములు, నాగేశ్వరావు,రమేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూదాన భూములను అన్యాక్రాంతం నుంచి రక్షించాలి : అవినాష్




**వనపర్తి రూరల్, జూన్ 08, (జనంసాక్షి):** దేశంలో రాష్ట్రంలో భూదాన భూములను అన్యాక్రాంతం నుంచి రక్షించి సర్వోదయం మండలి జాతీయ ప్రధాన కార్యదర్శి అవినాష్ పిలుపునిచ్చారు.వనపర్తిలో రమేష్ అధ్యక్షతన సర్వోదయమండలి జిల్లా మహాసభలు నిర్వహించారు. ముఖ్య అతిథులు అతిథులుగా, జాతీయ ప్రధాన కార్యదర్శి అవినాష్, జాతీయ ట్రస్టీ కమిటీ సభ్యుడు తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ షేక్ హుస్సేన్, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి గిరి ప్రసాద్ పాల్గొని మాట్లాడారు. గాంధీ స్ఫూర్తితో ఆచార్య వినోబావే భూదాన ఉద్యమం ప్రారంభించి దేశంలో 14 ఏళ్ళు పాదయాత్ర చేసి 46 లక్షల ఎకరాలను సేకరించారన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 2 లక్షల 40 వేల ఎకరాలు ఉండగా తెలంగాణలో 1లక్షా76 వేల ఎకరాల భూదాన భూములు ఉన్నాయన్నారు. అందులో కొంత భూమిని పేద లకు పంచారని, పలుచోట్ల భూదానభూములు అన్యాక్రాంతమయ్యాయి అన్నారు. భూములు ఇచ్చిన వారి వారసులు కూడా భూదాన భూముల ను పేదల నుంచి దౌర్జన్యంగా ఆక్రమించారన్నారు. తెలంగాణ రాష్ట్రం పోచంపల్లిలో రామచంద్రారెడ్డి 100 ఎకరాల భూములను భూదానం చేసి పూర్తి నిచ్చారన్నారు. హైదరాబాద్ లో కోట్ల రూపాయలు విలువ చేసే భూదాన భూములు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. భూదాన యజ్ఞ బోర్డుతో కొందరు మోసం చేస్తున్నారన్నారు. తెలంగాణ 33 జిల్లాల్లో భూదాన భూములను గుర్తించి వాటిని పేదలకు పంచేందుకు జిల్లా కమిటీలు గ్రామ గ్రామాన కమిటీలు వేసి పోరాడాలన్నారు. వనపర్తి జిల్లాలో 4450 ఎకరాల భూదాన భూములు ఉన్నాయని చాలా మేరకు అన్యాక్రాంతం అయ్యాయన్నారు. సర్వోదయం అంటేనే అందరి అభివృద్ధి సంక్షేమం సమానాక్కులు కల్పించడం అన్నారు. జిల్లాలో భూములు కాపాడేందుకు జిల్లా కమిటీ కృషిచేయాలని అవసరమైతే రాష్ట్ర జాతీయ కమిటీల సహకారం కూడా తీసుకోవాలన్నారు. జాతీయ ట్రస్ట్ తెలంగాణ ఇంచార్జ్ షేక్ హుస్సేన్, రాష్ట్ర అధ్యక్షుడు శంకర్ నాయక్, ప్రధాన కార్యదర్శి గిరిప్రసాద్, కళావతమ్మ, శ్రీదేవి, జయమ్మ, గోవిందమ్మ, ప్రవీణ తదితరులు పాల్గొన్నారు. జిల్లా అధ్యక్షుడిగా రమేష్, జిల్లా మహాసభల్లో సర్వోదయ మండలి జిల్లా అధ్యక్షుడిగా రమేష్, ప్రధాన కార్యదర్శిగా రాబర్ట్, ప్రతినిధిగా గోవిందమ్మ, ఉపాధ్యక్షులుగా రాజశేఖర్, సహాయ కార్యదర్శిగా లింగన్న, కోశాధికారిగా లక్ష్మీనారాయణ, మహిళా అధ్యక్షురాలుగా శ్రీదేవి, కార్యదర్శిగా జయమ్మ, యువజన సంఘం అధ్యక్షుడిగా కే.మహేష్, కార్యదర్శిగా వంశీ, కమిటీ సభ్యులుగా శ్రీరామ్ కమలమ్మ యూసఫ్ సత్యమ్మ లని అనుకున్నారు.

# సమస్యల పరిష్కారానికే ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక

**- ఏఎంసి వైస్ చైర్మన్ సాదుల పవన్‌కుమార్**



**నంగునూర్, జూన్ 8 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా నంగునూర్ మండల కేంద్రంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. గ్రామాల్లో మౌలిక వసతుల కల్పన, సంక్షేమ పథకాల అమలు, స్థానిక సమస్యల పరిష్కారమే ధ్యేయంగా ఈ ప్రత్యేక సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ చైర్మన్ సాదుల పవన్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పవన్ కుమార్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రోత్సహిస్తున్న, మార్కెట్‌లో డిమాండ్ ఉన్న వడ్ల రకాలనే రైతులు సాగు చేయాలని సూచించారు. సాంబా మసూరి, తెలంగాణ సోనా, జై శ్రీరామ్, హెచ్‌ఎంటీ వంటి సన్న రకాలతో పాటు ఐఆర్ -64, ఎంటీఎం-1010 వంటి రకాల సాగుకు ప్రాధాన్యం ఇవ్వాలని తెలిపారు. గంగా కావేరి, ఎంటీయూ -1224 వంటి రకాల సాగు చేస్తే మార్కెటింగ్‌లో ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని హెచ్చరించారు. రైతులు విత్తనాల ఎంపికలో వ్యవసాయ అధికారుల సలహాలు తీసుకుని, మార్కెట్ అవకాశాలను దృష్టిలో ఉంచుకుని పంటల ప్రణాళిక రూపొందించుకోవాలని పిలుపునిచ్చారు.అలాగే గ్రామాల్లో పారిశుధ్యం, హరితహారం, ఉపాధి హామీ పనుల పురోగతిపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని స్పష్టం చేశారు. గ్రామాల సమగ్ర అభివృద్ధి కోసమే ప్రభుత్వం 99 రోజుల ప్రగతి ప్రణాళికను అమలు చేస్తోందని, ప్రజల భాగస్వామ్యంతోనే ఇది సాధ్యమవుతుందని పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందేలా అధికారులు నిరంతరం కృషి చేయాలని ఆదేశించారు. 99 రోజుల కార్యాచరణ ప్రణాళికను నిర్దేశిత గడువులోగా వంద శాతం విజయవంతం చేయాలని, క్షేత్రస్థాయిలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి మండల కీర్తిని పెంపొందించాలని పిలుపునిచ్చారు. బడి బాట కార్యక్రమంలో ప్రభుత్వ బడికి పిల్లలు పంపాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నంగునూర్ గ్రామ సర్పంచ్ సానధుల బాల పోశయ్య, గ్రామ కార్యదర్శి నితీష్ కుమార్, ఏఈవో సాయి వర్మ, ఆర్ఐ లింగం, పీఏసీఎస్ చైర్మన్ కోలా రమేష్ గౌడ్, జీపీఓ దేవరాజ్, జడ్పీహెచ్ఎస్ ఉపాధ్యాయులు, ఎంపీపీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లు, ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) సిబ్బంది, గ్రామ ప్రజలు, యువకులు పాల్గొన్నారు.

# విద్యుత్ కొరతను తీర్చండి

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక గ్రామసభలో యూసుఫ్ పూర్ గ్రామస్తుల వేడుకోలు**



**రాయికోడు, జూన్ 8, (జనంసాక్షి):** తమ గ్రామంలో నెలకొన్న విద్యుత్ సమస్యను వెంటనే పరిష్కరించాలని ఈసూపూర్ గ్రామస్తులు తాసిల్దార్ ఆశాజ్యోతికి వేడుకున్నారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సోమవారం మండల పరిధిలోని యూసుఫ్పూర్ గ్రామంలో పంచాయతీరాజ్ గ్రామీణ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ ప్రణాళికపై గ్రామ సర్పంచ్ పట్లోల సంగారెడ్డి అధ్యక్షతన గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ తాము విద్యుత్ అధికారులకు ఎన్నిసార్లు మొరపెట్టుకున్నప్పటికీ విద్యుత్ పంపిణీలో చాలా నిర్లక్ష్యం వహిస్తున్నారని తమ గ్రామానికి సపరేట్గా ఫీడర్ ఛానల్ ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యవసాయ రైతులకు, కనుగుణంగా ఉచిత విద్యుత్‌ను పంపిణీ చేస్తుంటే విద్యుత్ అధికారులు మాత్రం విద్యుత్ పంపిణీలో తమకు, తమ గ్రామానికి పూర్తిగా నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. తాము ఎన్నిసార్లు విన్నవించిన పట్టించుకోవడంలేదని ఫోన్ లిఫ్ట్‌చేయడం లేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు. తమ సమస్యను పరిష్కరించకుంటే తాము రాయికోడ్ మండల పరిషత్ కార్యాలయం ముందు గ్రామస్తుల ఆధ్వర్యంలో సామూహిక దర్నా నిర్వహిస్తామని రైతులు హెచ్చరించారు.తమ గ్రామంలో పారిశుద్ధపనులు పూర్తి చేయాలని గ్రామ సమీపంలోని బ్రిడ్జిని వెంటనే నిర్మాణం చేయాలని పలువురు గ్రామస్తులు డిమాండ్ చేశారు. గ్రామంలో నెలకొన్న త్రాగు నీటి కొరతను తీర్చాలని గ్రామస్తులు వేడుకున్నారు. సమస్యలన్నింటిని ఉన్నత అధికారులకు నివేదించి వెంటనే పరిష్కరింప చేస్తామని తాసిల్దార్ జ్యోతి హామీ ఇచ్చారు.అనంతరం గ్రామ సర్పంచ్ సంగారెడ్డి అధికారులందరినీ శాలువ పూలమాలతో ఘనంగా సన్మానించారు. తధానంతరం పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి నరేంద్ర, ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నవనీత్, మిషన్ భగీరథ ఎఈ అనిల్, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ సాయి చైతన్య, ఏఈఓ నిఖిల్, జిపిఓ జైపాల్, ఉపసర్పంచ్ చంద్రశేఖర్‌తో పాటు మాజీ సర్పంచ్ జైపాల్ రెడ్డి నాయకులు భద్రప్ప అమృత్ రెడ్డి శివారెడ్డి ఆగంరెడ్డి పలువురు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని ప్రజావాణిలో వినతి



**చౌట్కూర్, జూన్ 08 (జనంసాక్షి):** ఎంపీ డిస్టిలరీ కంపెనీ ప్రమాద బాధితుడి కుటుంబానికి న్యాయం చేయాలంటూ జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం సమర్పించారు. గతం లో జరిగిన ప్రమాదంలో మృతి చెందిన కార్మికుడి కుటుంబానికి ఇచ్చిన హామీలను కంపెనీ యాజమాన్యం ఇప్పటివరకు నెరవేర్చలేదని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో చౌటకూర్‌లోని ఎంపీ డిస్టిలరీ కంపెనీలో జరిగిన ప్రమాదంలో దమ్మి కిష్టయ్య అనే కార్మికుడు మృతి చెందాడు. ఆ సమయంలో కంపెనీ యాజమాన్యం, గ్రామ సర్పంచ్, గ్రామ పెద్దల సమక్షంలో మృతుడి కుమారుడు దమ్మి హేమంత్‌కు శాశ్వత ఉద్యోగం కల్పిస్తామని లిఖితపూర్వకంగా హామీ ఇచ్చారు. అయితే సంవత్సరాలు గడుస్తున్నా ఆ హామీ అమలు కాకపోవడంతో బాధిత కుటుంబం తీవ్ర ఇబ్బందులు పడుతోంది. నేపథ్యంలో భారతీయ జనతా పార్టీ నాయకులు పల్లె ప్రభుకుమార్ గౌడ్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబ సభ్యులు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్‌ను కలిసి ప్రజావాణిలో వినతిపత్రం అందజేశారు. ఈ అంశంపై సానుకూలంగా స్పందించిన కలెక్టర్ తక్షణమే చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం లేబర్ కమిషనర్ తో మాట్లాడగా ఈ సమస్యను ప్రాధాన్యతగా తీసుకుని పది రోజుల లోగా పరిష్కారం చూపిస్తామని హామీ ఇచ్చినట్లు బీజేపీ నాయకులు తెలిపారు. ఇప్పటికైనా యాజమాన్యం స్పందించి దమ్మి హేమంత్‌కు శాశ్వత ఉద్యోగం కల్పించి ఆ కుటుంబాన్ని ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమం




**మల్దకల్, జూన్ 8 (జనంసాక్షి):** ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమంలో భాగంగా సోమవారం నీలిపల్లి గ్రామంలో నిర్వహించిన గ్రామసభలో ఎస్ఎస్‌సీ పరీక్షల్లో మండల టాపర్‌గా నిలిచిన విద్యార్థిని ప్రత్యేకంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో నీలిపల్లి గ్రామ సర్పంచ్ శ్రీదేవి, మండల విద్యాధికారి జి.సురేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శి, గ్రామ పెద్దలు, తల్లిదండ్రులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్, మండల విద్యాధికారి విద్యార్థిని అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు ఉన్నత లక్ష్యాల వైపు అడుగులు వేస్తారని పేర్కొన్నారు. గ్రామసభలో బడిబాట కార్యక్రమం ప్రాముఖ్యత, ప్రభుత్వ పాఠశాలల్లో అందుతున్న నాణ్యమైన విద్య, విద్యార్థుల నమోదు పెంపు, విద్యభివృద్ధికి గ్రామస్థుల సహకారం వంటి అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సభ్యులు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# మహబూబీ కుటుంబానికి బైండ్ల భవనీయ సంఘం ఆర్థిక సహాయం



**రేవల్లి, జూన్ 08 (జనంసాక్షి):** ఏదుల మండల కేంద్రంలో ఎన్నో సంవత్సరాలుగా తనదైన శైలిలో ప్రజలకు వైద్య సేవలు అందిస్తూ ప్రజల అభిమానాన్ని పొందిన మహబూబీ (53), మరణం గ్రామ ప్రజలను తీవ్ర విషాదంలో ముంచెత్తింది. మహబూబి మరణవార్త పట్ల ఏదుల మండల బైండ్ల భవనీయ సంఘం సభ్యులు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మహబూబీ కుటుంబానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో బైండ్ల భవనీయ సంఘం తరపున 10,500/- ఆర్థిక సహాయాన్ని అందజేశారు. సంఘం సభ్యులు మాట్లాడుతూ, మహబూబీ గ్రామ ప్రజలకు చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆమెలేని లోటు గ్రామానికి తీరనిదని పేర్కొన్నారు. మహబూబీ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు ధైర్యం, మనోబలం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఏదుల బైండ్ల సంఘం అధ్యక్షుడు శ్రీరాములు, కార్యవర్గ సభ్యుడు బిజినపల్లి వెంకట్, రవీందర్, వెంకటయ్య, గోవర్ధన్, స్వామి, పెద్ద ఎల్లయ్య, రంజిత్ కుమార్, సాయికుమార్, బిజినపల్లి వెంకటేష్, వీరస్వామి, శివ, నాగరాజు, భాస్కర్, యుగేందర్, కే.రవీందర్, జగదీష్, సభ్యులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ రహిత గ్రామంగా చందంపేటను తీర్చిదిద్దాం



**చిన్న శంకరం పేట జూన్ 8 (జనంసాక్షి):** చిన్నశంకరంపేట మండలం చందంపేట గ్రామంలో ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా గ్రామసభ సర్పంచ్ నాయిని ప్రవీణ్ కుమార్ స్పెషల్ ఆఫీసర్ ఎంపీడీవో దామోదర్ ఆధ్వర్యంలో గ్రామసభ నిర్వహించారు. గ్రామంలో తడిచెత్త పొడిచెత్తపై అవగాహన కల్పించి ప్లాస్టిక్ రహిత గ్రామంగా తీర్చిదిద్దాలని గ్రామ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. వర్షాకాలం ముందస్తు సన్నద్ధత, వ్యాధుల నిర్వహణ తాగునీటి నిర్వహణ జల సంరక్షణ మన సంరక్షణ మొక్కల పెంపకం ప్రత్యేక హోదా సవరణ పంట మార్పిడి బడిబాట వంటి కార్యక్రమాలు చర్చించారు ఈ కార్యక్రమంలో పాలకవర్గం సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

# త్రిబుల్ ఆర్ రైతులకు భరోసా..

**- న్యాయమైన నష్టపరిహారం అందిస్తాం ఆంజనేయులు గౌడ్**




**నర్సాపూర్ జూన్ 9 (జనంసాక్షి):** రీజినల్ రింగ్‌రోడ్‌లో భూములు కోల్పోతున్న రైతులతో నర్సాపూర్ ఆర్డీవోను మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ సోమవారం కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మెదక్ జిల్లా కలెక్టర్, ఆర్‌డిఓలతో చర్చించి ప్రతి రైతులకు మార్కెట్ విలువ ప్రకారం న్యాయపరమైన నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధాన్యం కొనుగోళ్లపై కూడా రైతులకు భరోసా ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# చౌటకూర్ మండలం పోసాన్‌పల్లిలో ప్రత్యేక గ్రామసభ

**- హాజరైన ఎంపీడీఓ కే.శంకర్**

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికపై సమీక**



**చౌట్కూర్, జూన్ 08 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలో 99 రోజుల ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాలు వేగంగా సాగుతున్నాయి. ఇందులో భాగంగా పోసాన్‌పల్లి గ్రామ పంచాయతీలో సోమవారం ప్రత్యేక గ్రామసభను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి కే. శంకర్ హాజరయ్యారు. గ్రామసభలో భాగంగా ఎంపీడీఓ శంకర్ గ్రామస్తులను, అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. గ్రామంలో ఎక్కడా చెత్త పేరుకుపోకుండా, పరిసరాల పరిశుభ్రతను పక్కాగా పాటించాలని ఆయన ఆదేశించారు. ముఖ్యంగా ఇళ్ల నుంచి సేకరించే తడి చెత్త, పొడి చెత్తను వేరు చేయాలని గ్రామస్తులకు అవగాహన కల్పించారు. వర్షాకాలం దృష్ట్యా గ్రామంలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా, దోమలు వ్యాపించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. నీరు నిలిచే ప్రాంతాలను తక్షణమే గుర్తించి, నివారణ చర్యలు చేపట్టాలని గ్రామ సర్పంచ్‌కు, పంచాయతీ కార్యదర్శికి ఎంపీడీఓ స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ ప్రత్యేక గ్రామసభలో అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ, గ్రామ సర్పంచ్ రేణుక బాలరాజు, ఉప సర్పంచ్, పంచాయతీ కార్యదర్శి అశోక్, ఈజీఎస్ మేట్ బాబు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశా వర్కర్లతో పాటు గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ



**మల్దకల్, జూన్ 8 (జనంసాక్షి):** మల్దకల్ మండల కేంద్రంలోని ఎమ్మార్సీ కార్యాలయంలో సోమవారం మండల విద్యాశాఖ అధికారి సురేష్ ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ చేశారు.నూతన విద్యా సంవత్సరం ప్రారంభం రోజునే విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పాఠ్యపుస్తకాలను పంపిణీ చేయడం జరిగిందని ఆయన తెలిపారు.మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడానికి అనేక రకాల వసతులు,ఉచిత పాఠ్యపుస్తకాలు,ఏకరూప దుస్తులు యూనిఫాంలు మరియు పౌష్టికాహారంతో కూడిన మధ్యాహ్న భోజనాన్ని ఉచితంగా అందిస్తోందని గుర్తుచేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులతో ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యాబోధన అందుతుందని వివరించారు.తల్లిదండ్రులందరూ ప్రైవేట్ పాఠశాలల వైపు వెళ్లకుండా తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి,వారి బంగారు భవిష్యత్తుకు బాటలువేయాలని, ఆయనపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం,అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ' సిబ్బంది విజయ్, వెంకటేష్,పరమన్న,పద్మ, నర్సమ్మ,సభ్యులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## నాగర్‌కర్నూలు జిల్లా

# డి.ఎం.హెచ్.ఓ. గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కె.కృష్ణ

**నాగర్ కర్నూల్, జూన్ 8 (జనంసాక్షి):** నాగర్‌కర్నూల్ ఇటీవల వైద్య, ఆరోగ్య శాఖలో సాధారణ బదిలీల్లో భాగంగా మహబూబ్ నగర్ జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ కె. కృష్ణ నాగర్ కర్నూల్ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా బదిలీ అయ్యారు. సోమవారము నాడు డాక్టర్ కె. కృష్ణ జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారిగా విధులలో చేరారు. ఇన్చార్జ్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిగా ఉన్న డాక్టర్ కే.రవికుమార్ నాయక్ నుండి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డి.ఎం.హెచ్. ఓ.డాక్టర్ కృష్ణ మాట్లాడుతూ నాగర్ కర్నూల్ జిల్లా ప్రజలకు మెరుగైన వైద్య ఆరోగ్య సేవలు అందించాలనే లక్ష్యంతో పనిచేస్తానని,అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల లో జిల్లాను రాష్ట్రంలో అగ్రస్థానంలో ఉంచడానికి తీవ్రమైన కృషి చేస్తానని తెలియజేశారు. ఆరోగ్యశాఖలోని ప్రోగ్రామ్ అధికారులు, వైద్యులు, పారామెడికల్ సిబ్బంది, క్షేత్రస్థాయి ఆరోగ్య సిబ్బంది, సహకరించాలని కోరారు.



# ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక గ్రామసభలు

**- పాల్గొన్న ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి**

**ఉర్కొండ, జూన్ 08, (జనంసాక్షి):** క్షేత్రస్థాయిలో ప్రజల సమస్యల పరిష్కారానికి గ్రామసభలు నిర్వహిస్తున్నామని ఎంపీడీవో సత్యపాల్ రెడ్డి అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా ఉరుకొండ మండలంలోని, బొమ్మరాజు పల్లి,బాల్య లోక్యతండ, జగ్బోయినపల్లి, రామ్ రెడ్డి పల్లి, గ్రామపంచాయతీలలో ఆయా గ్రామాల సర్పంచుల అధ్యక్షతన గ్రామ సభలను నిర్వహించడం జరిగింది. గ్రామసభలలో వర్షాకాల సన్నద్ధత ,సురక్షిత తాగునీరు, ఘన వ్యర్థాల నిర్వహణ ,జల సంరక్షణ మన సంరక్షణ,మొక్కల పెంపకం వనమహోత్సవం, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ,వరద నిర్వహణ -భద్రత వర్షాకాల సన్నద్ధత తదితర అంశాలపై మండల స్థాయి అధికారులతో గ్రామస్థాయిలో గ్రామసభకు వచ్చిన ప్రజలకు తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచ్, వార్డ్ మెంబర్లు, గ్రామ ప్రజలు, పంచాయతీ సెక్రెటరీలు, జిపిఓలు, మండలస్థాయి, అధికారులు పాల్గొన్నారు.



## రేవల్లి మండల

# కాంగ్రెస్ అధ్యక్షుడు సుల్తాన్ అలీకి సన్మానం

**రేవల్లి, జూన్ 08 (జనంసాక్షి):** రేవల్లి మండల కాంగ్రెస్ పార్టీ నూతనంగా ఎన్నికైన మండల అధ్యక్షుల ప్రమాణ స్వీకార కార్యక్రమంలో రేవల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ఎండి సుల్తాన్ అలీని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు శివసేనరెడ్డి, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు డా. జి. చిన్నారెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని నాయకులు సూచించగా, పార్టీ అభివృద్ధికి అంకితభావంతో పనిచేస్తానని సుల్తాన్ అలీ తెలిపారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# పొలంలో వ్యర్థాలను కాలిస్తే 50 వేలు జరిమానా

**మల్దకల్, జూన్ 8 (జనంసాక్షి):** మండలంలోని పెద్దతండా గ్రామంలో సోమవారం గ్రామ సభ నిర్వహించారు. మండల వ్యవసాయ అధికారి కె.రాజశేఖర్ మాట్లాడుతూ పొలాల్లో పంట వ్యర్థాలను కాల్చకుండా వాటిని గుంతలో వేసి కుళ్లబెట్టి సేంద్రియ ఎరువుగా వినియోగించాలని తెలిజేశారు.పంట వ్యర్థాలను కాల్చడం వలన పర్యావరణ కాలుష్యం పెరగడమే కాకుండా నేలలోని సూక్ష్మజీవులు నశించి భూసారం తగ్గుతుందన్నారు. శాస్త్రీయ పద్ధతులలో సేంద్రియ ఎరువులుగా మార్చాలని సూచించారు.పొలంలోని వ్యర్థాలను కాల్చడం చట్టరీత్యా నేరం అని దానికి రూ.50 వేల జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచు నార్య నాయక్, ఉపసర్పంచ్ బిఖ్యానాయక్, పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్ నాయక్,వ్యవసాయ విస్తరణ అధికారి, గ్రామ పెద్దలు రైతులు పాల్గొన్నారు.



# ప్రత్యేక సమగ్ర సవరణపై ప్రజలకు అవగాహన కల్పించాలి

**- తహసిల్దార్ ఝాన్సీరాణి**



**మల్దకల్ జూన్ 8(జనంసాక్షి):** ప్రత్యేక సమగ్ర సవరణ సర్ ద్వారా ఖచ్చితమైన ఓటర్ జాబితా తయారు చేయడానికి వీలు కలుగుతుందని, ప్రతి ఒక్కరు సహకరించాలని తాసిల్దార్ ఝాన్సీరాణి తెలిపారు. సర్ పై మండలంలో ప్రజలకు అవగాహన కల్పించారు. సోమవారం మండల పరిధిలోని పాలవాయి, అడవిరావుల చెరువు, చర్ల గార్లపాడు, పెద్దతండ, నీలిపల్లి, దాసరపల్లి గ్రామాలను పర్యటించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి ఇంటింటికి బిఎల్ఓ లు పర్యటిస్తారని వారికి ఓటర్ల వివరాలు తెలపాలని సూచించారు. 2002లో సర్వే నిర్వహించారని 20 సంవత్సరాల తర్వాత సమగ్ర ధ్రువీకరణ అవసరం ఏర్పడిందని తెలిపారు. బిఎల్ఓ ఇంటిని సందర్శించే సమయంలో ఓటరు ఇంట్లో లేకపోతే కుటుంబంలోని ఎవరైనా వయోజన సభ్యులు ఎన్యూమరేషన్ ఫారంపూర్తి చేసి పిఎల్ఓకు ఇవ్వాలన్నారు. లేనిపక్షంలో అధికారిక వెబ్సైట్ voters.eci.gov.in నుండి పొందవచ్చు అని తెలిపారు. నకిలీ ఓటర్లను తొలగించేందుకు అర్హులైన వారిని ఓటు హక్కు కల్పించేందుకు భారత ఎన్నికల సంఘం ఓటర్ జాబితా సమగ్ర సవరణ ప్రక్రియ చేపట్టిందన్నారు. జనాభా గణన 2027లో భాగంగా మొదట ఇండ్ల గణన ప్రక్రియను ప్రస్తుతం నిర్వహిస్తున్నందున ఎన్యుమరేటర్లు సమాచారం సేకరిస్తారని తెలిపారు.

ఈనెల 25 నుండి జూలై 24 వరకు బిఎల్వోలు ఇంటింటికి వచ్చే సర్వే నిర్వహిస్తారని, జులై 31 న ముసాయిదా ఓటర్ జాబితా ప్రచురిస్తారని తెలిపారు. 30 ఆగస్టు నుండి అభ్యంతరాలు ఉంటే తెలుపవచ్చని 31 సెప్టెంబర్‌లో పరిష్కరిస్తారని తెలిపారు. అక్టోబర్ 1న తుది ఓటరు జాబితా విడుదల చేస్తారని ఆమె తెలిపారు. జనగణన గురించి మాట్లాడుతూ ఇప్పటి వరకు మండలంలోని అన్ని గ్రామా లలో జనగణన 100% పూర్తి చేశామని తాసిల్దారు వివరించారు. నిరాధార వార్తా సేకరణ ద్వారా ప్రజలను తప్పుదోవ పట్టించ వద్దని ఆమె తెలిపారు.

# జిల్లా కోర్టు జిల్లా కేంద్రంలోనే ఉండాలి.. శివారు వద్దు, సామాన్యుడికి భారం వద్దు!"



**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి, జూన్ 8 (జనంసాక్షి):** జిల్లా కోర్టు భవనాలను కచ్చితంగా జిల్లా కేంద్రంలోనే నిర్మించాలి" అనే డిమాండ్ తెలంగాణలోని పలు నూతన జిల్లాల్లో న్యాయవాదులు, కక్షిదారులు మరియు స్థానిక ప్రజల నుండి తీవ్రంగా వ్యక్తమవుతోంది. జిల్లా కేంద్రానికి దూరంగా, శివారు ప్రాంతాలలో కోర్టు సముదాయాలను నిర్మించడం వల్ల ఎదురయ్యే ఇబ్బందులను నిరసిస్తూ పలు చోట్ల ఆందోళనలు, ధర్నాలు కూడా జరుగుతున్న నేపథ్యంలో గద్వాల జిల్లా కేంద్రంలో కాకుండా పూడూరు శివారు ప్రాంతంలో కోర్టు భవనానికి స్థలం కేటాయించడంపై స్థానిక బార్ అసోసియేషన్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కోర్టును పట్టణ పరిధిలోనే నిర్మించాలని డిమాండ్ చేస్తూ గతంలో విధుల బహిష్కరణ, నిరసనలు చేపట్టారు. నేడు కోర్టు గేటు కార్యాలయంలో నిరసన ప్రదర్శన లాయర్లు మరియు ప్రజా సంఘాల నేతలతో కలిసి చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 2024లో డిసెంబర్లో న్యాయవాదులు నిరసన దీక్ష చేసే సమయంలో అధికార పార్టీ నాయకులు కోర్టును గద్వాల జిల్లా కేంద్రంలోని నిర్మించే విధంగా కృషి చేస్తామని చెప్పి నిరసనను విరమించినటువంటి నాయకులు ఇప్పుడు ఎక్కడికి వెళ్లారని,ఎవరి స్వలాభం కోసం అనంతపురం గుట్టల్లో కోర్టును నిర్మించడానికి ప్రయత్నాలు చేస్తున్నారని, కచ్చితంగా దీన్ని విరమించుకోవాలి లేని పక్షంలో ప్రజా పోరాటాలు కచ్చితంగా రోడ్ల మీదకు వస్తాయని, ప్రజలకు వ్యతిరేకంగా పోయేటువంటి ప్రభుత్వంను,నాయకులను నడిగడ్డ ప్రాంత ప్రజలు కచ్చితంగా గుణపాఠం చెప్తారని హెచ్చరిస్తూ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి వెంకటస్వామి, జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సుధాకర్, టిఫిఎఫ్ నాయకులు శంకర ప్రభాకర్, పాలమూరు అధ్యయన వేదిక ఇక్బాల్ బాషా, అబ్దుల్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# యువత చెడు వ్యసనాలకు బానిసలు కాకూడదు

**- విద్య, వైద్యం ఉపాధిలకై ఉద్యమాలకు సిద్ధం కండి**

**- సిపిఐ జిల్లా కార్యదర్శి విజయ రాములు**

**అమరచింత, జూన్ 8 (జనంసాక్షి):** దేశ గతిని మార్చే యువత శక్తి చెడు వ్యసనాలకు బానిసలు కాకుండా నీతి నిజాయితీ సేవా దృక్పథానికి కలంకంగా మారిన చెడు రాజకీయ వ్యవస్థను చెందాడే సైనికులు దేశ యువత కావాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కె విజయరాములు పిలుపునిచ్చారు. సోమవారం అమరచింత మండల కేంద్రంలో సిపిఐ కార్యాలయంలో అఖిలభారత యువజన సమైక్య ఏఐవైఎఫ్ వనపర్తి జిల్లా సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా హాజరైన సిపిఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ పాలకులు, దశాబ్దాల తరబడి యువతను కేవలం ఓటు బ్యాంకు రాజకీయాలుగా మాత్రమే ఉపయోగిస్తూ యువత ఓట్లతో గద్దెనెక్కిన తర్వాత యువత శక్తి యుక్తులను నిర్వీర్యం చేసే విధానాలను అవలంబించడం ప్రభుత్వాలకు పరిపాటిగా మారి పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు 60 శాతం పైగా యువత ఉన్న ఏకైక దేశం భారత దేశమని అన్నారు. యువత నైపుణ్యాలను గుర్తించే దేశ అభివృద్ధిలో భాగస్వామ్యం చేయకుండా యువతకు ఉపాధి అవకాశాలు కల్పించకుండా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుట్రపూరితంగా బానిసలుగా మారుస్తున్నాయని మండిపడ్డారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చిందని 12 సంవత్సరాల్లో ఎన్ని ఉద్యోగాలు కల్పించారు ఆయా శాఖ శ్వేత పత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. కులము, మతము ప్రాంతీయ విద్వేషాలతో యువత మెదలను కల్మిషన్ చేస్తున్నారని ఆయన అన్నారు. జాతీయ సమగ్ర యువజన విధానం ప్రకటించాలని యువతకు ఎలాంటి బ్యాంకు సురిటిలు లేకుండా స్వయం ఉపాధి రుణాలు అందించాలని ప్రతి నియోజకవర్గంలో నూతన




పరిశ్రమలు నెలకొల్పి స్థానికుల యువత యువకులకు 80% ఉపాధి అవకాశాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాజ్యాంగ ప్రాథమిక హక్కులైన విద్య వైద్యం ఉపాధి హక్కులకై యువత ఉద్యమాన్నించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి అబ్రహాము ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు మహేష్ ఏఐవైఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి కుతుబ్ ఏఐవైఎఫ్ నాయకులు నరసింహ, మహమూద్, శ్రీకాంత్, రవి, చంద్రాయుడు పాల్గొన్నారు.

# డాక్టరమ్మ అవుతానంది.. శవమై మిగిలింది

**- వైద్యుల నిర్లక్ష్యానికి మరో నిండు ప్రాణం బలి!**

**జోగులాంబ గద్వాల జిల్లా ప్రతినిధి జూన్ 8 (జనంసాక్షి):** జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యుల నిర్లక్ష్యం కారణంగా నీట్ పరీక్షకు ప్రిపేర్ అవుతున్న విద్యార్థిని ఇందు కడుపునొప్పితో శనివారం రోజు రాత్రి జిల్లా ప్రభుత్వాసుపత్రికి వస్తే వైద్యులు సరైన వైద్యం అందించకుండా వారి నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం బలి ఇవ్వడం దారుణమని జిల్లాలో ప్రభుత్వాసుపత్రికి రావాలంటేనే పేదలు భయపడే పరిస్థితికి తీసుకొచ్చారని బాధిత కుటుంబానికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగేలా చర్యలు చేపట్టాలని ఈ రోజు విలేకరుల సమావేశంలో తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర నాయకులు గొంగళ్ల రంజిత్ కుమార్ అన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే డాక్టర్లు బయట ప్రైవేట్ క్లినిక్ లు నిర్వహిస్తూ విధుల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారని, అలాగే అరకొర వసతులతో రోగులు ఇబ్బందులు పడుతున్నారని రాత్రివేళలో ఆపద సమయాల్లో ప్రభుత్వ ఆసుపత్రికి వెళితే పట్టించుకునే నాథుడే లేడని మండిపడ్డారు.ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించాల్సిన కనీస పరీక్షలు నిర్వహించడం లేదని కొన్ని యంత్రాలు ఉన్నా పని చేయడం లేదని దీనిపై కలెక్టర్ వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకొని పేదలకు సరైన వైద్యం అందేలా చూడాలని కోరారు. విద్యార్థిని ఇందు మరణానికి కారణమైన వైద్యులపై చర్యలు తీసుకోవడమే గాక




సరైనటువంటి వైద్య సదుపాయాలు కల్పించాలని కోరారు.స్థానిక ఎమ్మెల్యే వైద్య సదుపాయాలపై దృష్టి సారించాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రభుత్వాసుపత్రికి వెళ్లాలంటే పేద వర్గాలకు భయమేస్తున్న పరిస్థితి తీసుకొచ్చారని మొన్నటికి మొన్న హైదరాబాదులో పసిపాపకు ఇంజక్షన్ చేసి ఇన్ఫెక్షన్ అయితే చేయి తీసేసారని, షాద్‌నగర్‌లో ఆపరేషన్ చేస్తే దూదిని కడుపులోనే పెట్టి ఆపరేషన్ చేశారని దీన్ని బట్టి చూస్తే రాష్ట్రంలో పేద ప్రజల వైద్యం పట్ల ప్రభుత్వానికి ఎంత చిత్తశుద్ధి ఉందో అర్థమవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు విష్ణు,చిన్న రాముడు,మల్దకల్, అడవి ఆంజనేయులు,వెంకటేష్ గొర్ల తిమ్మప్ప,కార్తీక్,గోపాల్,వీరేష్ దొడ్డన్న తదితరులు పాల్గొన్నారు.

# మహిళల భద్రతే - సమాజ భద్రత

**- గ్రామసభలో పాల్గొన్న శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు**

**- భరోసా, షీటీమ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాల నిర్మూలనపై విలువైన సూచనలు**

**- ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా వెంకటాపూర్ గ్రామ సభలో ఎస్సై హిమబిందు అవగాహన**

**శ్రీరంగాపూర్, జూన్ 08 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక కార్యాచరణలో భాగంగా వనపర్తి జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామసభల్లో భాగంగా, సోమవారం శ్రీరంగాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వెంకటాపూర్ గ్రామంలో నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ ఎస్సై హిమబిందు పాల్గొని ప్రజలకు పలు కీలక అంశాలపై అవగాహన కల్పించారు.వనపర్తి జిల్లా ఎస్పీ సునిత రెడ్డి, ఐపీఎస్ ఆదేశాల మేరకు నిర్వహించిన ఈ కార్యక్రమంలో మహిళల భద్రత, భరోసా కేంద్ర సేవలు, షీటీమ్ సేవలు, సైబర్ నేరాల నివారణ, బాల్య వివాహాల నిర్మూలన, మాదకద్రవ్యాల నిర్మూలన, రోడ్డు ప్రమాదాల నివారణ, లింగ సమానత్వం, పోక్సో చట్టం తదితర అంశాలపై ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. నేరాల నియంత్రణలో పోలీసులతో పాటు ప్రజల భాగస్వామ్యం కూడా ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల బాధ్యతాయుతంగా వ్యవహరించాలని, వారి ప్రవర్తన, స్నేహితుల వర్గం, ఆన్‌లైన్ కార్యకలాపాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. డిజిటల్ యుగంలో పెరుగుతున్న సైబర్ మోసాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అపరిచిత లింకులు, ఓటీపీలు, బ్యాంక్ వివరాలు ఎవరికీ వెల్లడించరాదని సూచించారు. సైబర్ మోసాలకు గురైన వెంటనే టోల్ ఫ్రీ నెంబర్ 1930కు ఫిర్యాదు చేయాలని వివరించారు. మహిళలు లేదా



బాలలు ఎలాంటి వేధింపులకు గురైనా ధైర్యంగా పోలీసులను సంప్రదించాలని, బాధితులకు భరోసా కేంద్రం ద్వారా చట్టపరమైన, మానసిక మరియు సామాజిక సహాయం అందిస్తున్నట్లు తెలిపారు. పోక్సో చట్టం కింద నేరాలకు విధించే కఠిన శిక్షల గురించి ప్రజలకు అవగాహన కల్పించారు.మాదకద్రవ్యాల వినియోగం యువత భవిష్యత్తును నాశనం చేస్తుందని, ఎవరైనా మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగానికి పాల్పడుతున్నట్లు తెలిసిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు.ప్రజలకు అత్యవసర సేవల కోసం అందుబాటులో ఉన్న 100, 181, 1098, 1930 హెల్ప్‌లైన్ నంబర్ల ప్రాముఖ్యతను వివరించి, అవసరమైన సందర్భాల్లో వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

ప్రజల భాగస్వామ్యంతోనే సురక్షిత సమాజ నిర్మాణం గ్రామాల్లో మహిళలు, పిల్లలు, యువత సురక్షితంగా ఉండే వాతావరణం కల్పించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొంటూ, సమాజ అభివృద్ధికి ప్రజలు పోలీసులకు సహకరించాలని ఎస్సై హిమబిందు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో వెంకటాపూర్ సర్పంచ్, భారతి, అన్ని ప్రభుత్వ శాఖల అధికారులు వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువతీ యువకులు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్న ప్రభుత్వ పాఠశాలలు

**- యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు**

**చేర్యాల, జూన్ 08 (జనంసాక్షి):** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందిస్తుందని జనగామ జిల్లా జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అందె నానిబాబు అన్నారు. ఆకునూరు ప్రభుత్వ జడ్పిహెచ్ఎస్ పాఠశాల ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని గ్రామంలోని 1,2వ వార్డుల్లో ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను కలిసి ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్పించాలని కోరారు. కార్యక్రమానికి ఆయన హాజరై మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు నాణ్యమైన విద్య, మధ్యాహ్న భోజనం, స్వచ్ఛమైన వాతావరణం, క్రీడా సదుపాయాలు, అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల ద్వారా ఉత్తమ విద్యను అందిస్తోందని తెలిపారు. జడ్పీహెచ్ఎస్ ఆకునూరు పాఠశాల కార్పొ



రేట్ పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తూ విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతోందని పేర్కొన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉన్నందున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించి ప్రభుత్వ విద్యా సేవలను సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం,ఉపాధ్యాయులు రవీందర్, శ్రీశైలం పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నీఛమైన దోపిడికి పాల్పడడం సిగ్గుచేటు

**- స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ గద్వాల జిల్లా నాయకుల ఆరోపణ**



**గద్వాల నడిగడ్డ, జూన్ 8 (జనంసాక్షి);** తెలంగాణ వచ్చాక అంతులేని మోసాలకు వొడిగట్టి ప్రజల ఉసురుతాకి ఊడ్చుకు పోయిన టీఆర్ఎస్ దోపిడిని అని మించిన దుష్ట విధానాలకు రేవంత్ రెడ్డి పాలన వొడిగట్టి లక్ష లాది ఉద్యోగుల, పెన్షనర్ల వేతనాల్లోంచి ఉచిత ఆరోగ్య చికిత్స పేరిట కనీస ముందస్తు సమాచారమూ, అనుమతీ లేకుండా ఒక్కొక్కరి బేసిక్ పే నుండి 1.5 శాతం లెక్కన కొట్లాది రూపాయలు కొల్లగొట్టిందనీ ఈ నిధుల్ని సంబంధిత ఉద్యోగుల పెన్షనర్ల ఖాతాలకు పది వేల ఫైన్ తో వెంటనే జమ చేసి బహిరంగ క్షమాపణ చెప్పాలని ఎస్‌జీపీఏటీ రాష్ట్ర ప్రచార కార్యదర్శి ఎం డీ. ఇక్బాల్ పాషా, గద్వాల జిల్లా శాఖ అధ్యక్షులు ఎండి. అబ్దుల్ బాబు, జిల్లా ప్రధాన కార్యదర్శి శంకర ప్రభాకర్ ఒక సంయుక్త ప్రకటనలో డిమాండ్ చేశారు. నూతన పీఆర్‌సీ ప్రకటించి, 5 పెండింగ్ డీఏలు విడుదల చేసి నిజాయతీ ప్రకటించు కోకపోతే గత పాలకుల లాగే ఆందోళనలు చవిచూడక తప్పదని హెచ్చరించారు.

## దాదాయిపల్లి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతా

**- సర్పంచ్ నరసింహారావు దేశ్ పాండే**



**టేక్మాల్, జూన్ 8 (జనంసాక్షి):** టేక్మాల్ మండల పరిధిలో దాదాయపల్లి గ్రామాన్ని జిల్లాలోని ఆదర్శవంతమైన గ్రామ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని దాదాయ పల్లి గ్రామ సర్పంచ్ నరసింహారావు దేశ్ పాండే అన్నారు. ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా సోమవారం గ్రామ పంచాయితీ ఆవరణలో నిర్వహించిన ప్రత్యేక గ్రామసభలో గ్రామ అభివృద్ధికి సంబంధించిన పలు అంశాలు, అభివృద్ధి కార్యక్రమాలపై తీర్మానాలు చేశారు. గ్రామని అభివృద్ధి దిశగా పయనింపజేసేందుకు తన శాయశక్తుల కృషి చేస్తానని, దానికి గ్రామ ప్రజల సహకారం ఎంతో అవసరమన్నారు. గ్రామంలో తాగునీటి వ్యవస్థ, మురుగు కాల్వల నిర్మాణం, పారిశుధ్య కార్యక్రమాలు వంటి పలు అంశాలపై గ్రామ సభలో చర్చించారు. అందులో భాగంగా గ్రామంలో అసాంఘిక కార్యకలాపాలను నియంత్రించేందుకు దాదాయపల్లి, మల్కాపూర్ గ్రామాలకు కలిపి 50 సీసీ కెమెరాలను ఏర్పాటు చేసేందుకు నిర్ణయం తీసుకున్నారు. సీసీ కెమెరాలు ఏర్పాటుతో గ్రామంలో అసాంఘిక కార్యక్రమాలకు అడ్డుకట్ట పడటంతో పాటు నేరాల నియంత్రణ, గ్రామ ఆస్తుల పరిరక్షణ, అనుమానిత వ్యక్తులపై ప్రత్యేక నిఘా, బెల్ట్ షాపులపై నియంత్రణ కు ఎంతగానో దోహదం చేస్తాయన్నారు. ప్రజలకు ఎలాంటి సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని సమస్యల పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టేక్మాల్ ఎస్సై అరవింద్ కుమార్ తో పాటు సిబ్బంది, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## టీజీబీసీ స్టడీ సర్కిల్‌లో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్, లైఫ్ స్కిల్స్ శిక్షణా కార్యక్రమం ప్రారంభం



**గద్వాల నడిగడ్డ, జూన్ 8 (జనంసాక్షి);** ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, లైఫ్ స్కిల్స్ వంటి ఆధునిక శిక్షణా కార్యక్రమాలను యువత వినియోగించుకొని పోటీ ప్రపంచంలో రాణించాలని టీజీబీసీ స్టడీ సర్కిల్ డైరెక్టర్ కె.రాములు అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని టీజీబీసీ స్టడీ సర్కిల్‌లో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్,లైఫ్ స్కిల్స్ డెవలప్‌మెంట్‌పై నాలుగు రోజుల శిక్షణా కార్యక్రమం ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో యువత సాంకేతిక పరిజ్ఞానం, కమ్యూనికేషన్ నైపుణ్యాలు, వ్యక్తిత్వ వికాసం వంటి అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని అన్నారు. AI వంటి ఆధునిక సాంకేతికతలను నేర్చుకోవడం ద్వారా

ఉపాధి అవకాశాలు మెరుగుపడతాయని పేర్కొన్నారు.ఇంటర్మీడియట్ పూర్తి చేసిన గద్వాల్, వనపర్తి జిల్లాలకు చెందిన సుమారు 100 మంది నిరుద్యోగ యువతీ యువకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.జూన్ 9 నుంచి 12 వరకు కొనసాగే ఈ శిక్షణలో ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ , లైఫ్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు కెరీర్ డెవలప్‌మెంట్ అంశాలపై నిపుణులు శిక్షణ అందించనున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మ్యాజిక్ బస్ ఇండియా ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఎం.డి. షరీఫ్, ఫ్యాకల్టీ సభ్యులు, టీజీబీసీ స్టడీ సర్కిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పంట అవశేషాలను కాల్చొద్దు : కలెక్టర్ ప్రియాంక



**నారాయణపేట జిల్లా బ్యూరో, జూన్ 8 (జనంసాక్షి):** పంట అవశేషాలకు నిప్పు పెట్టవద్దని, ఒకవేళ నిప్పు పెడితే రూ.5వేల నుంచి 25 వేల జరిమానా విధించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ సీ హెచ్ ప్రియాంక తెలిపారు. సోమవారం జిల్లా వ్యవసా య శాఖ ఆధ్వర్యంలో పంట అవశేషాలను కాల్చ వద్దు - ప్రకృతిని కాపాడండి అంటూ రైతులకు అవగాహన కల్పించేందుకు రూపొందించిన కరపత్రాలను ప్రజావాణిహాల్‌లో కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలె క్టర్ మాట్లాడుతూ జిల్లాలో రైతులు పంట అవశేషాలను కాల్చకుండా వ్యవసాయ శాఖ ఏవోలు, ఏ ఈ వో లు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించాలని ఆదేశించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల కలిగే నష్టాలను రైతులకు క్లుప్తంగా వివరించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీను, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి సక్రియా నాయక్, డీఆర్డీవో వెంకట్ రాములు, డీ ఈ వో గోవింద రాజులు, ఎస్సీ కార్పొరేషన్ ఈ డీ అబ్దుల్ ఖలీల్, జిల్లా మత్స్య శాఖ అధికారి రెహమాన్, డీ పీ ఆర్ వో రషీద్ తదితరులు పాల్గొన్నారు.

## ఏదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా పందెం సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం




**రేవల్లి, జూన్ 08 (జనంసాక్షి):** ఈదుల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా మండల కేంద్రానికి చెందిన పందెం సుఖేందర్ రెడ్డి ప్రమాణ స్వీకారం వనపర్తి జిల్లా కేంద్రంలో వనపర్తి శాసనసభ్యులు తూడి మెఘా రెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శివసేన రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్లానింగ్ బోర్డ్ వైస్ చైర్మన్ డాక్టర్ జి. చిన్నారెడ్డి ఆధ్వర్యంలో ప్రమాణ స్వీకారం చేశారు. ఈ సందర్భంగా పందెం సుఖేందర్ రెడ్డి కార్యకర్తలను కంటికి రెప్పలా చూసుకుంటానని, మండల ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ ప్రజా శ్రేయస్సుకై ప్రతిక్షణం తన వంతు కృషి చేస్తానని అన్నారు. పార్టీ ఆదేశాలు ఇచ్చిన మేరకు తూచా తప్పకుండా పని చేస్తానని, పార్టీ పరంగా ఎప్పుడు కార్యకర్తలకు అందుబాటులో ఉంటానని క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తానని హామీ ఇచ్చారు.

## ఫర్టిలైజర్ షాపులలో ఆకస్మిక తనిఖీ

**- పాల్గొన్న గోపాల్ పేట్ ఎమ్మార్వో తస్కిన్ మొబీనా ఎస్సై శశిధర్ వ్యవసాయ శాఖ అధికారులు**



**రేవల్లి, జూన్ 08 (జనంసాక్షి):**
వ్యవసాయ, రెవెన్యూ, పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గోపాల్ పేట, ఏదుల మండల స్థాయి టాస్క్ ఫోర్స్ టీం ఆకస్మికంగా మండలం లోని పురుగు మందుల, విత్తనాల దుకాణాలలో ప్రత్యేకంగా తనిఖీ నిర్వహించారు. ఇందులో భాగంగా ఏదుల మండలంలోని చెన్నారం రెడ్డి ట్రేడర్స్, ఎస్వీ రెడ్డి ఫర్టిలైజర్, ఆగ్రోస్ రైతు సేవ కేంద్రం దుకాణాలలో పోలీస్ వారి ఆధ్వర్యంలో తనిఖీ చేసి నకిలీ విత్తనాల గురించి, స్టాక్ రిజిస్టర్, బిల్ బుక్స్ వంటివి మెయింటెనెన్స్ చేయాలని సూచించారు. సమయం మించిపోయిన విత్తనాలు, పురుగు మందులను ఎట్టి పరిస్థితుల్లో అమ్మకూడదని సంయుక్త మండల స్థాయి తనిఖీ టీం షాప్ యజమాలను హెచ్చరించారు. నిభందనలు పాటించని, చట్టం ఉల్లంగించిన వ్యక్తిలను కఠినంగా శిక్షిస్తామని షాప్ సీజ్ చేస్తారని తీవ్ర స్థాయిలో హెచ్చరించారు. అదేవిధంగా సోమవారం గ్రామ సభలలో ఫార్మర్ రిజిస్ట్రీ గురించి, పంట వ్యర్థాలను కాల్చివేయడం గురించి, పంట మార్పిడి గురించి తెలియజేశారు. పంట వ్యర్థాలను కాల్చినట్లయితే 5000/- నుంచి 25000/- వరకు జరిమానా విధించబడుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి రమేష్ భాషమోని, గోపాల్ పేట ఎస్సై డి. శశిధర్, తహసీల్దార్ తస్కిన్ ముబీనా, వ్యవసాయ విస్తరణ అధికారులు అర్చన, శ్రీవిద్య పాల్గొన్నారు.

## క్రికెటర్ నెవీన్‌మానిత్‌ను అభినందించిన టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి

**- పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని క్రికెటర్ మానిత్‌కు హామీ**



**సంగారెడ్డి టౌన్ జూన్ 08 (జనంసాక్షి):** క్రికెట్‌లో మరింతగా రాణించేందుకు తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని క్రికెటర్ మానిత్‌కు హామీ సంగారెడ్డి పట్టణానికి చెందిన వర్ధమాన క్రికెటర్ నెవిన్ మానిత్‌ను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి ప్రత్యేకంగా అభినందించారు. మానిత్ ప్రతిభను మానిత్ తండ్రి, కాంగ్రెస్ నాయకుడు, ఫిజియోథెరపిస్ట్ అయిన మధు ద్వారా తెలుసుకున్న ఆయన, భవిష్యత్తులో మంచి క్రికెటర్ గా ఎదగడానికి తన వంతు పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. మానిత్ ఇంకా మెరుగైన శిక్షణ పొందడానికి, వేర్వేరు టోర్నమెంట్లలో ఆడటానికి అయ్యే పూర్తి ఖర్చులను తానే భరిస్తానని జగ్గారెడ్డి భరోసా ఇచ్చారు. భవిష్యత్తులో మరింత బాగా ఆడి సంగారెడ్డి జిల్లాకు, తెలంగాణ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని జగ్గారెడ్డి ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో రాణి స్తున్న 18 ఏళ్ల నవీన్ మానిత్ ఇటీవలే ఇంటర్ పూర్తి చేశాడు. చిన్నప్పటి నుండి క్రికెట్ మీద ఉన్న ఇష్టంతో కష్టపడి ఆడుతూ రాణిస్తున్నాడు.

**జాతీయస్థాయిలో ప్రతిభ...**

స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా (SGFI) తరపున 2024లో బీహార్ (పాట్నా) లో జరిగిన అండర్-17 జాతీయ పోటీల్లో తెలంగాణ తరపున ఆడాడు. 2026 లో చండీగఢ్‌లో జరిగిన అండర్-19 జాతీయ పోటీల్లో కూడా పాల్గొని రాణించాడు. వెంకట స్వామి గోల్డ్‌కప్ సీనియర్ లీగ్‌లో మెదక్ జిల్లా తరపున ఆడుతూ మహబూబ్‌నగర్ జట్టుపై హాఫ్ సెంచరీ చేశాడు.ఢిల్లీలోని ఒక ప్రముఖ క్లబ్ తరపున ఆడుతూ అద్భుతమైన సెంచరీ చేశాడు. ప్రస్తుతం హైదరాబాద్ క్రికెట్ అసోసియేషన్ (హెచ్ సి ఎ) లీగ్స్‌లో స్పోర్టి క్లబ్ తరపున టి20, వన్డే, టూ-డే మ్యాచ్‌లు ఆడుతున్నాడు.

**కోచ్‌ల శిక్షణలో రాటుదేలి..**

ఆరవ తరగతి నుంచే ఎమ్మెస్ క్రికెట్ అకాడమీలో కోచ్ చంద్రమౌళి, ఇనాంల దగ్గర మానిత్ క్రికెట్ నేర్చుకున్నాడు. హెచ్ సి ఏ ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు రాజేందర్ రెడ్డి ప్రోత్సాహంతో మరింతగా ఎదిగాడు. ప్రస్తుతం హైదరాబాద్‌లోని ఇక్బాల్ క్రికెట్ అకాడమీలో కోచ్ ఇక్బాల్ దగ్గర శిక్షణ పొందుతున్నాడు.. ఈ అభినందన కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజి అనంత్ కిషన్, మాజీ క్రికెటర్ రఘు తదితరులు పాల్గొని మానిత్‌ను అభినందించారు. జగ్గారెడ్డి ఇచ్చిన మద్దతుతో మానిత్ మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని క్రీడాభిమానులు ఆశాభావం వ్యక్తంచేశారు.

## పేట కలెక్టరేట్ ప్రజావాణికి 26 ఫిర్యాదులు



**నారాయణపేట జిల్లా బ్యూరో జూన్ 8(జనంసాక్షి):** ప్రజావాణి కార్యక్రమానికి ప్రాధాన్యతనిస్తూ ఫిర్యా దులను సత్వరమే పరిష్కరించాలని కలెక్టర్ ప్రియాంక అధికారులకు సూచించారు. ప్రజావాణి సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 26 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్‌తో పాటు అదనపు కలెక్టర్ రెవెన్యూ శ్రీనులకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్‌లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ త్వరగా పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## భారత సైన్యంలోకి ఎంపికైన పూర్వ విద్యార్థిని అభినందించిన ఉపాధ్యాయుడు



**చేర్యాల, జూన్ 08 (జనంసాక్షి):** చేర్యాల మండలం చిట్యాల గ్రామానికి చెందిన సత్తాల హరీష్ భారత రిజర్వుడు ఆర్మీకి చెందిన అగ్ని వీరు ద్వారా భారత సైన్యంలోకి ఎంపిక కావడం పట్ల పూర్వ ఉపాధ్యాయులు కొడిపల్లి ప్రశాంత్ కుమార్ అభినందించారు. సోమవారం గ్రామంలో శాలువతో సన్మానించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు కొడిపల్లి ప్రశాంత్ కుమార్ మాట్లాడుతూ.. పూర్వ విద్యార్థి భారత సైన్యంలోకి అగ్నివీర్ ద్వారా ఎంపిక కావడం అభినందనీయమని, విద్యార్థులు తమ దగ్గర చదువుకొని జీవితంలో ఉన్నత అవకాశాలు పెంపొందించు కున్నప్పుడు తల్లిదండ్రుల తర్వాత అత్యంత ఆనందించేవారు ఉపా ధ్యాయులు ఉంటారని, గ్రామీణ ప్రాంతంలోని యువత గంజాయి లాంటి మత్తు పదార్థాలు, ఆన్లైన్ బెట్టింగ్ లాంటి యువత చెడు వ్యసనాలకు లోనుకాకుండా ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను సద్వినియోగం చేసుకుని జీవితంలో స్థిరపడాలని కోరారు.

## నోటుబుక్కుల పంపిణీలో రవాణా సమస్యలను పరిష్కరించాలి: జిల్లా ఎస్‌టియు



**నాగర్ కర్నూల్, జూన్ 8 (జనంసాక్షి):**
నాగర్ కర్నూల్ జిల్లా విద్యార్థులకు పాఠశాలలు ప్రారంభమయ్యే నాటికి పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు అందించాలనే లక్ష్యంతో జిల్లా విద్యాశాఖ (డీఈఓ) మండల కేంద్రాల వరకు వాటిని పంపిణీ చేయడం పట్ల స్టేట్ టీచర్స్ యూనియన్(ఎన్‌టియు)జిల్లా నాయకత్వం హర్షం వ్యక్తం చేసింది. విద్యార్థుల విద్యా ప్రారంభ దశలోనే అవసరమైన పుస్తకాలు అందుబాటులో ఉండటం సానుకూల పరిణామమని వారు పేర్కొన్నారు. అయితే మండల కేంద్రాల నుంచి మారుమూల గ్రామాల్లో ఉన్న పాఠశాలలకు, అలాగే అధిక విద్యార్థులున్న ప్రభుత్వ పాఠశాలలకు ఈ పాఠ్యపుస్తకాలు మరియు నోటుబుక్కులను తరలించడంలో తీవ్ర సమస్యలు ఎదురవుతున్నాయని ఎస్‌టియు నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. మండల విద్యాధికారులు(ఎంఈఓలు)స్థాయిలో సరైన రవాణా వ్యవస్థ లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులు తమ సొంత ఖర్చులతో ఆటో రవాణా ఏర్పాటు చేసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతోందని వారు తెలిపారు.

దీని కారణంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులపై అదనపు ఆర్థిక భారం పడుతోందని, కొన్ని సందర్భాల్లో గ్రామాల దూరం, రవాణా సౌకర్యాల కొరత కారణంగా పుస్తకాల పంపిణీ ఆలస్యమవుతోందని యూనియన్ నాయకులు తెలిపారు. విద్యార్థులకు సమయానికి పాఠ్యపుస్తకాలు అందకపోవడం విద్యా నాణ్యతపై ప్రతికూల ప్రభావం చూపుతోందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకోవాలని ఎస్‌టియు జిల్లా అధ్యక్షులు కొత్త శ్రీధర్ రావు, ప్రధాన కార్యదర్శి మధుసూదన్ రెడ్డి తదితర నాయకులు కోరారు. పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కుల పంపిణీని కేవలం మండల కేంద్రాల వరకు పరిమితం చేయకుండా నేరుగా స్కూల్ పాయింట్ వరకు ప్రభుత్వ రవాణా సౌకర్యంతో అందించాలన్నారు.

అదేవిధంగా రవాణా ఖర్చులను కూడా ప్రభుత్వం భరించాలనే విషయాన్ని వారు గట్టిగా కోరారు. ఈ విధానం అమలులోకి వస్తే ఉపాధ్యాయులపై భారం తగ్గడంతో పాటు విద్యార్థులకు పుస్తకాలు సమయానికి చేరుతాయని, విద్యా వ్యవస్థ మరింత సమర్థవంతంగా పనిచేస్తుందని వారు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టియు నాయకులు సతీష్, రమేష్, రవి శేఖర్, అనిల్ కుమార్ రెడ్డి, ప్రభాకర్, రఘురాం రెడ్డి, వరప్రసాద్, జంగయ్య తదితరులు పాల్గొని ప్రభుత్వాన్ని ఈ సమస్యపై వెంటనే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రతి గడపకు చేరాలి

**- ప్రచార రథాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి**



**పెబ్బేరు, జూన్ 8 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలను ప్రతి ఇంటికి చేరేలా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి పిలుపు ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నా బలమైన సంకల్పంతో నాగర్కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లురవి చేపట్టిన రథయాత్ర సోమవారం వనపర్తి జిల్లాలోకి జిల్లాలోకి ప్రవేశించడం జరిగింది. ఈ సందర్భంగా వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి, జిల్లా అధ్యక్షులు శివసేనరెడ్డి పెబ్బేరు పట్టణంలో బస్సు యాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. ప్రజా ప్రతినిధులు బస్సులో ప్రయాణం చేస్తూ పట్టణంలోని వీధుల గుండా పర్యటించారు. అనంతరం సుభాష్ చౌరస్తాలో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదల అభ్యున్నతికి ఎంతగానో తోడుపాటునందిస్తుందని ఎన్నో సంక్షేమ పథకాలు చేపట్టి అండగా నిలబడుతుందన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వడ్డీ లేని రుణాలు, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలకు చైర్మెన్‌లను ప్రత్యేకంగా నియమించిందని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు వంట ఏజెన్సీలుగా మహిళలే ఉండటం, స్కూల్ విద్యార్థులకు మహిళలే స్కూల్ డ్రెస్లను కుట్టించి ఇవ్వడం, ఆర్టీసీ బస్సులకు ఓనర్లను చేయడం, మహిళా భాగస్వామ్యంతో సోలార్ ప్లాంట్ లో ఏర్పాటు, మహిళలకు డీజిల్ బంకుల ఏర్పాట్లు, రైతు రుణమాఫీ, రైతు భరోసా, హమమభూమిలేని నిరుపేదలకు రైతు ఆత్మీయ భరోసా, సన్న వడ్లకు బోనస్, అన్నదాతలకు రాయితీపై వ్యవసాయ ఉపకరణానికి సంబంధించిన అన్ని పనుముట్ల పంపిణీ చేపట్టిందన్నారు. తమ సొంత ఇంటి కల నెరవేరక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రతి నిరుపేదకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణాలు, రేషన్ కార్డుల పంపిణీ, ఉచిత సన్న బియ్యం పంపిణీ, విద్యార్థులకు మెస్ చార్జీల పెంపు, ఇంటిగ్రేటెడ్ పాఠశాలల ఏర్పాటు. కేంద్రీయ విద్యాలయం ఏర్పాటు, ఫిష్ ప్రాసెసింగ్ సెంటర్ ఏర్పాటు, పెబ్బేరుల 30 పడకల ఆసుపత్రి ఏర్పాటు, వనపర్తి పెబ్బేరు మున్సిపాలిటీలలో ప్రతి వార్డులో సిసి రోడ్ల నిర్మాణం లాంటి అనేక పథకాలను చేపట్టి నిరుపేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా నిలుస్తుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు

ఈ కార్యక్రమంలో నాగర్కర్నూల్ పార్లమెంట్ ఇంచార్జ్ మధుసూదన్ రెడ్డి, పెబ్బేరు మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్ గౌడ్, వైస్ చైర్మన్ సుమిత్ర ఎల్లారెడ్డి, పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, మండలాధ్యక్షులు యాపర్ల రామిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు సాయిచరణ్ రెడ్డి, జిల్లా డిసిసిబి అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, బోయల రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ గట్టు తిమ్మప్ప, పెబ్బేరు మార్కెట్ యార్డ్ అధ్యక్షురాలు ప్రమోదిని రెడ్డి, ఉపాధ్యక్షులు విజయవర్ధన్ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వాకిటి ఆదిత్య, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజేష్, గోపాల్పేట మార్కెట్ యార్డ్ ఉపాధ్యక్షులు సత్యశీల రెడ్డి, కౌన్సిలర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు యుగంధర్ రెడ్డి, మణిగిల్ల తిరుపతిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకటేశ సాగర్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# మంచినీటి కొరతతో ఇబ్బంది పడుతున్న మాగనూరు గ్రామ ప్రజలు



**మాగనూర్ (జనంసాక్షి):** మండల కేంద్రమైన మాగనూరు గ్రామంలో మాగనూరు వాగు ఉన్న గూడెం నీటి కొరత ఏర్పడడం అనేది సిగ్గుచేటుగా ఉందని డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బాలరాజు అన్నారు. గత ప్రభుత్వం బిఆర్ఎస్ కాలంలో మరి ఇప్పుడున్న కాంగ్రెస్ పాలనలో అక్రమంగా ఇసుక రవాణా చేయడం ద్వారా నీటి కొరత ఏర్పడిందని అనడం జరిగింది . నేడు మాగనూరు గ్రామంలో దాదాపు అర్ధగంట కూడా మంచినీటి సౌకర్యం గ్రామ ప్రజలకు అందజేయక పోవడం అధికారుల నిర్లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం వైఫల్యం అని మండిపడ్డారు. దాదాపు తాగడానికి ప్రధానమైన నీటి అందించకపోవడం ఈ ప్రభుత్వ వైఫల్యమని వాపోయారు ప్రధానంగా మాగనూరు గ్రామంలో ఇప్పటివరకు కూడా ఇలాంటి పరిస్థితి ఏర్పడిన చరిత్ర లేదు మొట్టమొదటిసారి అర్ధగంట గంటసేపు మాత్రమే మంచినీరు సరఫరా చేయడం ఈ అధికారుల వైఫల్యానికి ప్రధాన కారణమని దీన్ని వెంటనే నీటి సరఫరాపు మూడు నుంచి నాలుగు గంటలు ప్రజలకు అందించాలని ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం కొరకు నీటి సరఫరా టైమింగ్ పెంచాలని అదేవిధంగా గూడు లేని వారు ఇల్లు కొట్టుకోవడానికి కూడా నీరు సరిపోక నానా కష్టాలు పడుతున్నారని వెంటనే ఈ ప్రధాన సమస్య అయిన మాగనూరు గ్రామంలో నీటి సమస్యను దాదాపు పది రోజుల్లో తీర్చాలని చెప్పేసి డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బాలరాజు డిమాండ్ చేశారు. లేని యెడల ఈ యొక్క సమస్యను పెద్ద ఎత్తున కలెక్టర్ దాకా తీసుకోవడానికి కూడా వెనకాడబొమ్మని హెచ్చరించడం జరిగింది. ఈరోజు ప్రత్యేక గ్రామసభ సందర్భంగా గ్రామ సభలో దాదాపు 20 మంది ప్రజల సంతకాలతో డివైఎఫ్ఐ గ్రామ సర్పంచ్ మరియు సెక్రెటరీ అందించడం జరిగింది ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ రాష్ట్ర నాయకులు బాలరాజు, నరేష్ యాదవ్, అశోక్, నరసింహ, నయుము, పాల్గొనడం జరిగింది.

# ప్రతి ఇంటి ముందు ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

**- ఎంపీడీవో శ్రీనివాసరావు, సర్పంచ్ దొడ్ల కవిత**



**వీపనగండ్ల, జూన్ 9 (జనంసాక్షి):** 99 రోజులు ప్రణాళిక ముగింపు సందర్భంగా వీపనగండ్ల మండల పరిధిలోని గోపాల్ దీన్నే గ్రామంలో రైతు వేదిక దగ్గర ప్రత్యేక గ్రామసభ సర్పంచ్ దొడ్ల కవిత అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. చెత్తను నాలుగు రకాలుగా విడదీసి చెప్తా డాక్టర్లు వేయాలని, మురుకు నీరు ఇంటి దగ్గరలో నిల్వ ఉండకుండా చూసుకోవాలని వారు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోకపోతే అనారోగ్యాలకు గురయ్యే అవకాశం ఎక్కువగా ఉందనితెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం వివిధ సంక్షేమ పథకాలు ప్రజలకు కల్పిస్తుంది వాటిని సద్వినిగం చేసుకోవాలని కోరారు.వానాకాలంలో కరెంటు స్తంభాలకు దూరంగా ఉండాలని,వర్షం వస్తే ఇల్లు కూలిపోయే అవకాశం ఉంటే ప్రభుత్వానికి తెలియచేయాలని, వివిధ జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు.రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన పింఛన్లు,సంక్షేమ పథకాలు వెంటనే ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వెంకటయ్య, గ్రామ కార్యదర్శి కర్ణాకర్, ఏఎస్ఐ వెంకట్ రెడ్డి, లైన్మెన్ నరేష్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు, ఏఈఓ నరేష్, ఈజీఎస్టీఏ గంగాధర్, సిసి కాశీనాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు డి.బాల్ రెడ్డి, వార్డు సభ్యులు కురుమయ్య, నరేష్, లలితమ్మ, చంద్రయ్య, మహిళా సంఘ సభ్యులు, అంగన్వాడి, ఆశ కార్యకర్తలు, గ్రామ రైతులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# కారు ఢీకొని గేదె మృతి





**మక్తల్, జూన్ 08 (జనంసాక్షి) :**
మక్తల్ శివారులో జరిగిన రోడ్డు ప్రమాదంలో గేదె మృతి చెందింది. ప్రధాన రహదారి 167 పై స్థానిక మహాలక్ష్మి దాబా సమీపంలో మక్తల్ నుండి మహబూబ్‌నగర్ వైపు వెళ్తున్న ఖా 06ఖీజ 0833 కారుకు హఠాత్తుగా గేదె అడ్డు రావడంతో కారు అదుపుతప్పి గేదెను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గేదె అక్కడికక్కడే మృతిచెందగా కారు అదే వేగంతో రోడ్డు పక్కన గుంతలోకి వెళ్లి ఆగింది. కారులో ఉన్న వ్యక్తికి గాయాలయ్యాయని స్థానికులు తెలిపారు. కాగా గేదె విలువ 70 వేల వరకు ఉంటుందని బాధితు రవికుమార్ తెలిపారు.

# వాసురం తండాలో ఘనంగా గ్రామసభ

**- పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి**

**- ప్రతి కుటుంబం బాధ్యత మొక్కలను నాటాలి**

**- సర్పంచ్ మూడవత్ విజయ రవి నాయక్**



**ఖిల్లా ఘనపురం, జూన్ 8 (జనంసాక్షి):** మండల పరిధిలోని వాసురం తండాలో సోమవారం స్థానిక గ్రామ పంచాయతీ భవనం లో సర్పంచ్ మూడావత్ విజయ రవి నాయక్ ఆధ్వర్యంలో గ్రామ సభ సమావేశం నిర్వహించడం జరిగింది ఇట్టి కార్యక్రమంలో భాగంగా ఉప సర్పంచ్ సిరోలి వార్డు సభ్యులు యువకులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు,అనంతరం సర్పంచ్ మూడవత్ విజయ రవి నాయక్ మాట్లాడుతూ రాబోవు వర్షాకాలం లో గ్రామంలో ప్రతి వాడను పరిశుభ్రంగా ఉంచుకోవాలి అని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని అలగే ప్రతి కుటుంబం కూడా మొక్కలను నాటే కార్యక్రమంలో భాగస్వామ్యం కావాలని అన్నారు , అనంతరం గ్రామస్థుల సూచనలు సలహాలపాలు అంశాలపై చర్చించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శిరోలి హనుమంతు నాయక్,వార్డ్ మెంబర్‌లు లలిత, రుక్క, గ్రామ ప్రత్యేక అధికారి ఆర్ డబ్ల్యూ ఎస్ ఏ ఈ.నరేష్, డి ఈ. హరీష్ , ఏ ఎస్సై సత్యనారాయణ గౌడ్ ,టెక్నికల్ అసిస్టెంట్ ఇందిరమ్మ, ఏఈ ఓ.పవన్ కళ్యాణ్ ,పాఠశాల ఉపాధ్యాయులు, ఆశ వర్కర్, గ్రామస్థులు నాయకులు, యువకులు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**- మృతి చెందిన మిత్రులకు ఘన నివాళులర్పించిన పూర్వ విద్యార్థులు**




**కల్వకుర్తిరూరల్,జూన్08,(జనంసాక్షి):** నాగర్ కర్నూల్జిల్లా ఊరుకొండ మండలం పరిధిలోని మాదారంజిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో 2000–2001 సంవత్సరంలో పదవ తరగతి బ్యాచ్‌కు చెందిన పూర్వవిద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని శుభం ఫంక్షన్ హాల్ లో ఘనంగానిర్వహించుకున్నారు. ఆనాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయుల సేవలను స్మరించుకున్నారు. 25, సంవత్సరాల తర్వాత ఒకచోట కలుసుకున్న స్నేహితులు తాము చదువుకున్న రోజులను గుర్తుచేసుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఆ రోజుల్లో నేడు ఎక్కడెక్కడో స్థిరపడ్డ అందరిం ఒకరి కష్టసుఖాలను మరొకరు పంచుకుంటూ, నిజమైన పేదవారికితోచిన ఆర్థిక సాయం అందిస్తూ చేయూతనివ్వాలని పలువురుఆకాంక్షించారు. చనిపోయిన మిత్రుల గుర్తింపులను స్మరించుకుంటూ,వారి ఆత్మలకు శాంతి కలగాలనిమౌనంపాటించారు.ఈ కార్యక్రమంలో కుంబర్తి రామకృష్ణ,ఎండి ఖాజా మైనుద్దీన్, ప్రేమ్చందర్ రెడ్డి, రవీందర్ రెడ్డి,నరేందర్ గౌడ్,రమేష్ గౌడ్, బాలస్వామి,లాలయ్య గౌడ్, నాగార్జున, భాస్కర్, శ్రీనివాసులు,జి భాస్కర్,రహమత్ ఖాన్,అబ్దుల్ కాజా, కాజా, రమేష్, రాజేందర్ గౌడ్,చెన్నయ్య,నరసింహారెడ్డి, కొమ్ము శ్రీను,జగన్మోహన్ రెడ్డి,చంద్రమోహన్ రెడ్డి, గోవర్ధన్,రాఘవేందర్,కొండలయ్య,గోపాలకృష్ణ,మధుసూదన్ గౌడ్, శ్రీదేవి, భూదేవి, సరిత, పారిజాత, తస్లీమ్, సంతోష, రేణుక, మంజుల, రజిత పాల్గొన్నారు.